# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 139 | హైదరాబాద్ | బుధవారం 19-11-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

## ఈవీఎంలలో ముందే 25 వేల ఓట్లు..



11లో

### దేశానికి పెద్దన్నగా మోదీ సహకరిస్తే

## రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి

- తెలంగాణ ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరిన ముఖ్యమంత్రి
- ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలన్న రేవంత్ రెడ్డి

## రేపు సత్యసాయి, కడప జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన



11లో

- రేపు శ్రీ సత్యసాయి, కడప జిల్లాల్లో పర్యటించనున్న సీఎం చంద్రబాబు
- పుట్టపర్తిలో ప్రధాని మోదీతో కలిసి సత్యసాయి శత జయంతి వేడుకలకు హాజరు

## నేటి భారతం

- ఒక నాయకుడు నిజాయితీగా ఉంటే.. అతని కింద పనిచేసే వ్యవస్థలు కూడా నిజాయితీ ఉంటాయి..
- పాలించే రాజు నీతిగా ఉంటే.. ప్రజలందరూ కూడా నీతిగా ఉంటారు..
- నీతి లేని రాజ్యం, నిజాయితీ లేని పరిపాలన వ్యర్థం..
- అలాంటి రాజ్యంలో ప్రజలు ఎలా సంతోషంగా ఉంటారు..?.
- ప్రజల మద్దతుతో గద్దెనెక్కిన నాయకులు..
- ఆ ప్రజలనే పీక్కు తింటుంటే.. భరించలేని ప్రజలు తిరగబడితే..
- వారి ఆవేశం అగ్నికీలలుగా మారిపోతే.. రాష్ట్రం అగ్నిగుండంగా మారడం ఖాయం..
- అవినీతి నాయకులు, అవినీతి అధికారులు మాడి మసైపోవడం ఖాయం..

– -ఇంద్రవెల్లి గోవర్ధన్

### ఐబొమ్మ రవి కేసులో

## ఈడీ రంగప్రవేశం..

**మనీలాండరింగ్ జరిగినట్టు అనుమానం**

11లో

- ఐ-బొమ్మ కేసు దర్యాప్తులోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్
- మనీలాండరింగ్ కోణంలో విచారణకు ఈడీ సిద్ధం
- బెట్టింగ్ యాప్స్, క్రిప్టో వాలెట్ల ద్వారా నిధుల సమీకరణ
- నిందితుడి ఖాతాలోని రూ.3.5 కోట్లను ఇప్పటికే ఫ్రీజ్ చేసిన పోలీసులు



11లో

## మావోయిస్టు కీలక నేత హిడ్మా మృతి..

- మారేడుమిల్లి ఎన్ కౌంటర్ లో హిడ్మా, ఆయన భార్య రాజే సహా మొత్తం ఆరుగురు మావోయిస్టులు మృతి
- ఈ రోజు ఉదయం మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు
- మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా తలపై రూ.6 కోట్ల రివార్డు

### మదీనా చేరుకున్న మంత్రి

## అజారుద్దీన్ బృందం

**సహాయక చర్యలు ముమ్మరం**

- మదీనా బస్సు ప్రమాద బాధితులకు అండగా తెలంగాణ ప్రభుత్వం
- మంత్రి అజారుద్దీన్ నేతృత్వంలో మదీనాకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన



11లో

## వెంటాడుతున్న వైఫల్యాలు..

12లో




(పార్ట్ : 2)

- అవినీతి కుప్పగా తెలంగాణ మున్సిపల్ శాఖ..
- సాక్షాత్తు సీఎం రేవంత్ ఆధీనంలో ఉన్న శాఖలోనే అంతులేని దోపిడీ..
- శాఖ నిర్వహణలో కరువైన సామర్థ్యం..
- అత్యంత కీలకమైన శాఖను గాలికొదిలేసిన దౌర్భాగ్యం..
- లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డ పలువురు మున్సిపల్ అధికారులు..
- సస్పెండ్ అయినా మారని అధికారుల తీరు..
- మూడు నెలల తరువాత తిరిగి విధుల్లో చేరుతున్న వైనం..
- కుక్కతోక వంకర అన్నట్లు తిరిగి పాత పద్ధతిలోనే విధులు..
- సస్పెన్షన్ కాదు ఏకంగా డిస్మిస్ చేయాలని వెల్లువెత్తుతున్న డిమాండ్స్..
- శాఖాపరమైన శిక్షలు విధించేలా చర్యలు తీసుకోవాలి..
- ఉద్యోగులపై రాజకీయ జోక్యం ఉండరాదని విశ్లేషకుల సూచన..
- మున్సిపల్ శాఖ ప్రక్షాళన కాకపోతే రాష్ట్రం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం..
- మున్సిపల్ శాఖ అవినీతి లీలలపై " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ అందిస్తున్న స్పెషల్ స్టోరీ "..

### రేపు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో

## ప్రధాని మోదీ పర్యటన

- పుట్టపర్తి, కోయంబత్తూరులో ప్రధాని మోదీ పర్యటన
- పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు హాజరు
- సత్యసాయి స్మారక నాణెం, స్టాంపుల విడుదల కార్యక్రమం
- కోయంబత్తూరులో పీఎం-కిసాన్ 21వ విడత నిధుల విడుదల
- 9 కోట్ల మంది రైతులకు రూ. 18,000 కోట్లకు పైగా ప్రయోజనం



11లో

# కమలం 1800 పై గురి....

భారతదేశ రాజకీయ సమీకరణంలో ఎగువ సభ పాత్ర ఎప్పుడూ నిర్ణాయకమైంది. లోకసభలో స్పష్టమైన ఆధిక్యంతో వరుసగా మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీకి రాజ్యసభలో మాత్రం ఇంకా సౌకర్యవంతమైన మెజారిటీ లేదు. కారణం, ఎక్కువ మంది సభ్యులు ఉన్న రాష్ట్రాలు ప్రత్యర్థి పార్టీల ఆధీనంలో ఉండటమే. బీజేపీ.. ఇటీవల బిహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు 202 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధం కాగా, అందులో బీజేపీ 89 సీట్లతో దుమ్మురేపింది. ఇక మరో ఎన్డీఏ పక్షం జేడీయూ 85 సీట్లను సాధించి.. బీజేపీ కంటే వెనుకబడింది. దాంతో బిహార్‌లో బీజేపీ ప్రతిష్ట మరింత పెరిగింది. ఇదిలా ఉంచితే, 2004 నాటికి బీజేపీ ఓవరాల్ ఎమ్మెల్యేల సంఖ్య 1035 ఉండగా, నేటికి ఆ సంఖ్య మరింత ముందుకెళ్లింది. 2025 నాటికి బీజేపీ ఎమ్మెల్యేల సంఖ్య 1654గా ఉంది. దేశవ్యాప్త అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ ఎలా తన ఉనికిని కాపాడుకుంటూ ముందుకెళుతుందనే విషయాన్ని ఆయన వెల్లడించారు. తాము ప్రస్తుతానికి సాధించిన సంఖ్య ఏదైతే ఉందో అది బీజేపీ రాజకీయ చరిత్రలో అత్యధికమన్నారు. మున్ముందు కూడా తమ పార్టీ వికాసం ఇలానే కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారాయన. రాబోయే రెండేళ్లలో తమ పార్టీ ఎమ్మెల్యేల సంఖ్య 1800కు చేరుతుందనే ధీమా వ్యక్తం చేశారు మాలవీయ. ప్రతిపక్ష ఇండియా కూటమికి వరుస ఎన్నికల్లో ఓటములతో ఎదురు దెబ్బలు తప్పడం లేదు. ఈ తరుణంలో నాయకత్వ మార్పు అంశం మరోసారి చర్చనీయాంశమైంది. రాజ్యసభ మొత్తం సీట్ల పంపిణీ రాష్ట్రాల జనాభా ప్రకారం ఉంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తమిళనాడుల వంటి రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు కేటాయించబడ్డాయి. వీటిలో ఎక్కువ రాష్ట్రాల్లో బీజేపీ ప్రత్యక్షంగా లేదా కూటమిగా పరిమిత బలం కలిగి ఉండటం వల్ల పార్లమెంటు పై సభలో ప్రత్యక్ష ప్రభావం తగ్గింది. గత ఏడాది మహారాష్ట్రలో, తాజాగా బిహార్‌లో జాతీయ జనతా దళం (జేడీయూ)తో సఖ్యత ద్వారా బీజేపీ తిరిగి అధికార భాజనమైందే కాక, ఎన్డీఏ కూటమి పాలన కొనసాగుతోంది. బిహార్‌లో 16 రాజ్యసభ స్థానాలు ఉండగా, ఈసారి కూటమి కలసి పోటీ చేస్తే అన్ని సీట్లు ఎన్డీఏ ఖాతాలో వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది బీజేపీకి ఎగువ సభలో బలం పెంచే కీలక అవకాశంగా నిలుస్తుంది. కూటమి రాష్ట్రాల్లో బీజేపీకి లభించే స్థానాలు మిత్ర పక్షాలతో పంచుకోవాల్సి వస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేనలతో కూటమిగా ఉండటంతో అక్కడి సీట్లలో భాగస్వామ్యం తప్పదు. ఇదే పరిస్థితి బిహార్‌లోనూ ఉంది. ఈక్రమంలో సీట్ల సంఖ్య పెరిగినా, పార్టీకి నేరుగా లభించే వాటా పరిమితంగానే ఉంటుంది. రానున్న నెలల్లో హరియాణా, ఒడిశా రాష్ట్రాల్లో బీజేపీ స్వతంత్ర అధికారాన్ని బలోపేతం చేసింది. ఈ రాష్ట్రాల నుంచి వచ్చే సీట్లు బీజేపీ బలాన్ని రాజ్యసభలో మరింత పెంచబోతున్నాయి. రాజ్యసభలో సంఖ్యాబలం తక్కువగా ఉన్నా రాజకీయ చాతుర్యంతో బీజేపీ కీలక బిల్లులను ముందుకు తీసుకెళ్లగలిగింది. బిహార్ మార్పు, కొత్త రాష్ట్రాల్లో విస్తరణతో ఎగువ సభలో స్థిరబలం సాధించే వ్యూహం స్పష్టమవుతోంది. కానీ దక్షిణ భారతదేశంలో.. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఆ పార్టీ పరిస్థితి ఎంత మాత్రం మెరుగుపడడం లేదు. మిత్రుల సాయంతో పర్వాలేదనిపిస్తోంది. కానీ సొంతంగా ఎదగాలన్న క్రమంలో చతికల పడుతోంది. బిజెపికి మాత్రమే ఎందుకు ఈ పరిస్థితి అనేది ఒక వాదన. నాయకుల మధ్య సమన్వయ లోపమే ఈ పరిస్థితికి కారణమన్నట్టు విశ్లేషణలు ఉన్నాయి. బీహార్లో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించడంతోపాటు ఎన్డీఏ తిరుగులేని విజయం సాధించడంతో.. తెలుగు రాష్ట్రాల్లో సరికొత్త చర్చ ప్రారంభం అయింది. తెలుగు రాష్ట్రాల్లో ఇంకెప్పుడూ సంబరాలు అని ఎక్కువమంది పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. బిజెపి అభివృద్ధి అనేది ఇప్పట్లో జరిగే పనిలా కనిపించడం లేదు. ఎందుకంటే క్షేత్రస్థాయిలో ఆ పార్టీ బలం పెరగడం లేదు. దీనికి అనేక రకాల కారణాలు ఉన్నాయి. ఇక్కడ బలమైన రెండు ప్రాంతీయ పార్టీలు హవా చూపిస్తున్నాయి. వాస్తవానికి టిడిపి ఆవిర్భావ సమయానికి ఏపీలో బిజెపి ఎంట్రీ ఇచ్చింది. విశాఖలో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 1982లోనే బిజెపి విజయం సాధించింది. కానీ తరువాత సొంతంగా ఎదిగే ప్రయత్నం చేయలేదు. బిజెపి విధానాలు ఏపీ ప్రజల్లోకి బలంగా వెళ్లలేదు. జాతీయస్థాయిలో బిజెపి అవసరార్థం ఏపీలో ఉన్న రాజకీయ పొత్తులతో బిజెపిని గెలిపించాయే తప్పించి.. బిజెపి సొంతంగా ఎదిగిన దాఖలాలు మాత్రం ఏపీలో లేవు. 2019 ఎన్నికల్లో కనీసం ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదు. 2024లో తెలుగుదేశం, జనసేనతో జతకట్టడంతో 8 ఎమ్మెల్యే సీట్లు, మూడు ఎంపీ సీట్లను గెలుచుకున్న బీజేపీ ప్రాతినిధ్యం పెంచుకుంది. 2029 ఎన్నికల్లో ఇదే పొత్తు కొనసాగితే పరవాలేదు కానీ.. పొత్తు లేకుంటే మాత్రం ఒక్క సీటు కూడా బిజెపి గెలిచే అవకాశం లేదు. ఏపీతో పోల్చుకుంటే తెలంగాణలో బిజెపి అభివృద్ధికి చాలా రకాల అవకాశాలు వచ్చాయి. అక్కడి ప్రజలు బిజెపిని ఆదరించారు కూడా. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. అప్పటినుంచి తెలంగాణలో బిజెపి అభివృద్ధి కావడం ప్రారంభం అయింది. క్రమేపీ తన ప్రాతినిధ్యాన్ని పెంచుకుంటూ వచ్చింది. అయితే 2023లో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిన నాటి నుంచి బిజెపి ఎదగడం ప్రారంభించింది. కాంగ్రెస్ అధికారంలో ఉండగా ప్రధాన ప్రతిపక్ష పాత్రను బిజెపి పోషించింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా ఎనిమిది పార్లమెంట్ సీట్లను కైవసం చేసుకుంది. బిఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవలేదు. చాలా చోట్ల డిపాజిట్లు కూడా దక్కలేదు. ఇటువంటి పరిస్థితుల్లో బిఆర్ఎస్ స్థానంలో బిజెపి వచ్చి చేరిందని విశ్లేషణలు మొదలయ్యాయి. కానీ తెలంగాణ బిజెపిలో నేతల మధ్య సమన్వయ లోపంతో పార్టీ బలహీన పడింది.

# కమలానికి తెలుగు రాష్ట్రాల్లో..పట్టని చిక్కు

విశాఖపట్టణం, నవంబర్ 18 (భారత శక్తి):

ఊరంతా ఆనందం.. కానీ మన ఇంట్లో లేదు అన్నట్టు ఉంది తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ వ్యవహారం. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఆ పార్టీ హవా చాటుతోంది. ముఖ్యంగా ఉత్తర భారతదేశంతో పాటు ఈశాన్య రాష్ట్రాల్లో సైతం అధికారంలోకి రాగలుగుతోంది. కానీ దక్షిణ భారతదేశంలో.. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఆ పార్టీ పరిస్థితి ఎంత మాత్రం మెరుగుపడడం లేదు. మిత్రుల సాయంతో పర్వాలేదనిపిస్తోంది. కానీ సొంతంగా ఎదగాలన్న క్రమంలో చతికల పడుతోంది. బిజెపికి మాత్రమే ఎందుకు ఈ పరిస్థితి అనేది ఒక వాదన. నాయకుల మధ్య సమన్వయ లోపమే ఈ పరిస్థితికి కారణమన్నట్టు విశ్లేషణలు ఉన్నాయి. బీహార్లో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించడంతోపాటు ఎన్డీఏ తిరుగులేని విజయం సాధించడంతో.. తెలుగు రాష్ట్రాల్లో సరికొత్త చర్చ ప్రారంభం అయింది. తెలుగు రాష్ట్రాల్లో ఇంకెప్పుడూ సంబరాలు అని ఎక్కువమంది పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. ఏపీలో బిజెపి అభివృద్ధి అనేది ఇప్పట్లో జరిగే పనిలా కనిపించడం లేదు. ఎందుకంటే క్షేత్రస్థాయిలో ఆ పార్టీ బలం పెరగడం లేదు. దీనికి అనేక రకాల కారణాలు ఉన్నాయి. ఇక్కడ బలమైన రెండు ప్రాంతీయ పార్టీలు హవా చూపిస్తున్నాయి. వాస్తవానికి టిడిపి ఆవిర్భావ సమయానికి ఏపీలో బిజెపి ఎంట్రీ ఇచ్చింది. విశాఖలో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 1982లోనే బిజెపి విజయం సాధించింది. కానీ తరువాత సొంతంగా ఎదిగే ప్రయత్నం చేయలేదు. బిజెపి విధానాలు ఏపీ ప్రజల్లోకి బలంగా వెళ్లలేదు. జాతీయస్థాయిలో బిజెపి అవసరార్థం ఏపీలో ఉన్న రాజకీయ పొత్తులతో బిజెపిని గెలిపించాయే తప్పించి.. బిజెపి సొంతంగా ఎదిగిన దాఖలాలు మాత్రం ఏపీలో లేవు. 2019 ఎన్నికల్లో కనీసం ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదు. 2024లో తెలుగుదేశం, జనసేనతో జతకట్టడంతో 8 ఎమ్మెల్యే సీట్లు, మూడు ఎంపీ సీట్లను గెలుచుకున్న బీజేపీ ప్రాతినిధ్యం పెంచుకుంది. 2029 ఎన్నికల్లో ఇదే పొత్తు కొనసాగితే పరవాలేదు కానీ.. పొత్తు లేకుంటే మాత్రం ఒక్క సీటు కూడా బిజెపి గెలిచే అవకాశం లేదు. ఏపీతో పోల్చుకుంటే తెలంగాణలో బిజెపి అభివృద్ధికి చాలా రకాల



అవకాశాలు వచ్చాయి. అక్కడి ప్రజలు బిజెపిని ఆదరించారు కూడా. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. అప్పటినుంచి తెలంగాణలో బిజెపి అభివృద్ధి కావడం ప్రారంభం అయింది. క్రమేపీ తన ప్రాతినిధ్యాన్ని పెంచుకుంటూ వచ్చింది. అయితే 2023లో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిన నాటి నుంచి బిజెపి ఎదగడం ప్రారంభించింది. కాంగ్రెస్ అధికారంలో ఉండగా ప్రధాన ప్రతిపక్ష పాత్రను బిజెపి పోషించింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా ఎనిమిది పార్లమెంట్ సీట్లను కైవసం చేసుకుంది. బిఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవలేదు. చాలా చోట్ల డిపాజిట్లు కూడా దక్కలేదు. ఇటువంటి పరిస్థితుల్లో బిఆర్ఎస్ స్థానంలో బిజెపి వచ్చి చేరిందని విశ్లేషణలు మొదలయ్యాయి. కానీ తెలంగాణ బిజెపిలో నేతల మధ్య సమన్వయ లోపంతో పార్టీ బలహీన పడింది. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కనీసం డిపాజిట్లు కూడా బిజెపికి రాలేదు. అదే సమయంలో కెసిఆర్ పార్టీ తన బలాన్ని పెంచుకుంది. రెండో స్థానంలో నిలిచింది. అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో తెలంగాణ బిజెపి విఫలం అయింది. ఏపీలో ఎదిగే ప్రయత్నం జరగడం లేదు. తెలంగాణలో ఎదిగిన తరువాత పార్టీ బలహీనం అవుతోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏపీలో పార్టీ అభివృద్ధి అనేది కూడా జరగదు. ఎందుకంటే కేంద్రంలో ఎన్డీఏ లో టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. ఆ కారణం చేత ఏపీలో టిడిపిని కాదని బిజెపిని మరింత బలపరిచే పరిస్థితి కనిపించడం లేదు. తెలంగాణలో కెసిఆర్ పార్టీని కాపాడేందుకు బిజెపి తనను తాను తగ్గించుకుంది అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనేందుకు బిఆర్ఎస్ తో బిజెపి చేతులు కలిపిందన్న మాటలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. బిజెపికి ఓటు వేస్తే బీఆర్ఎస్ కు వేసినట్టేనని ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి జై కొట్టారు. మొత్తానికి అయితే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ ఎదగడం అన్నది ఇప్పట్లో జరిగే పని మాత్రం కాదు.

# కోటంరెడ్డి హత్య కుట్రకు.. కుట్రదారులు ఎవరు....

నెల్లూరు, నవంబర్ 18 (భారత శక్తి):

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు రౌడీషీటర్లు ప్లాన్ చేసిన విషయం బయటపడి దాదాపు మూడు నెలలవుతుంది. అయితే తనపై ఒక రాజకీయ పార్టీకి చెందిన వారు తన హత్యకు కుట్ర చేశారని అప్పట్లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆరోపించారు. రౌడీషీటర్ శ్రీకాంత్ కు ప్రధాన అనుచరుడైన జగదీష్ అనే వ్యక్తి సహచర మిత్రులతో మాట్లాడుతున్న వీడియో అప్పట్లో వైరల్ గా మారింది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేను చంపేస్తే డబ్బే డబ్బు అంటూ వారు మద్యం మత్తులో మాట్లాడుకుంటున్న వీడియో వైరల్ అయింది. దీంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు కుట్ర జరిగినట్లు తేలిందని పోలీసులు భావించారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని చంపించాలనుకుంటున్నదెవరు? వారికి డబ్బులు ఇస్తామన్నది ఎవరు? అన్నది పోలీసుల విచారణ చేపట్టారు. కోటంరెడ్డి అనుచరులు మాత్రం తమ ఎమ్మెల్యే ను హత్య చేయడానికి వైసీపీ ముఖ్యనేత ఒకరు ప్లాన్ చేశారని చెబుతున్నారు.. అయితే మూడు నెలలవుతున్నా ఆ వైసీపీ ముఖ్య నేత ఎవరన్నది బయటకు రాలేదు. సింహపురి రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారిన ఈ ఘటన పై ఆ వైసీపీ నేతలు ఎవరన్నది ఇప్పటికీ తేలలేదు. కోటంరెడ్డి అనుచరులు చేసిన ఆరోపణల్లో నిజం లేదా? లేకపోతే పోలీసులు ఎందుకు ఇంతవరకూ ఆ నేతను బయటకు తీసుకురాలేకపోయారన్న ప్రశ్న వినపడుతుంది. అయితే పోలీసుల విచారణలో మాత్రం రౌడీషీటర్లు మాత్రమే స్కెచ్ వేసినట్లు తేలిందని చెబుతున్నారు.. అందకుంటే ఇలా చేయండి వైసీపీ ముఖ్య నేత అంటూ... తనను చంపేందుకు వైసీపీ నేతలు కొందరు కుట్ర చేశారన్న అనుమానాలు కలుగుతున్నాయని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మీడియాతో చెప్పారు. దీనిపై నెల్లూరు జిల్లా ఎస్పీకూడా స్పందించారు. తాము కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోను చూశామని, రౌడీ షీటర్ శ్రీకాంత్ అనుచరుడు జగదీష్ ఈ వ్యాఖ్యలు చేయడం వెనక ఎవరున్నారన్న దానిపై తాము దర్యాప్తు చేస్తామని చెప్పారు. కానీ నెలలు గడుస్తున్నా తేలకపోవడంతో వైసీపీ నేత హస్తం ఉన్నది ఉత్తదేనని తేలిపోయిందని ఫ్యాన్ పార్టీ నేతలు అంటున్నారు. కేవలం రాజకీయ లబ్ది కోసమే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆ వీడియోను ఉపయోగించుకున్నారంటూ వైసీపీ నేతలు అంటున్నారు. మొత్తం మీద కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పై హత్యకు స్కెచ్ రౌడీషీటర్ల పనేనని అనుకోవాల్సి ఉంటుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# అడగడుగునా అడ్డంకులు...

అమరావతి, నవంబర్ 18 (భారత శక్తి):

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయంగా అనుభవం ఉన్న నాయకుడు. అందులో ఏమాత్రం సందేహం లేదు. విజన్ ఉన్న లీడర్ కూడా. అయితే విడిపోయిన ఆంధ్రప్రదేశ్ ను ఆయన ఎంతవరకూ గట్టున పడేయగలరన్నదే ఇప్పుడు ఆ పార్టీ నేతల్లో కలుగుతున్న అనుమానం. హైదరాబాద్ వేరు. ఒక నిర్ణయం తీసుకున్నా.. అప్పటికే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందడంతో పాటు అన్ని ప్రాంతాల ప్రజలకు అది అనుకూలమైన నివాసయోగ్య ప్రాంతంగా ఉండటం, వాతావరణం అనుకూలత ఇన్ని ప్లస్ పాయింట్ల మధ్య చంద్రబాబు సక్సెస్ సాధించి ఉండవచ్చు. కానీ అమరావతి విషయంలో సక్సెస్ సాధించడం అంత సులువు కాదన్నది వాస్తవం పొలాల్లో రాజధాని నిర్మాణాలను చేపట్టడమే ఒక సాహసోపేతమైన నిర్ణయం. రాజధాని నిర్మాణానికే ఏళ్లు పడుతుంది. భవన నిర్మాణాలకు తరచూ వచ్చే వానలు, సంభవించే వనులు వంటివి సహకరించకపోవచ్చు. ప్రకృతి కూడా రాజధాని నిర్మాణానికి అంత అనుకూలంగా ఉండదు. అదే సమయంలో ఎ నుంచి మొదలుపెట్టి ఎక్కడ వరకూ వెళ్లాలన్నదిఎవరికీ తెలియని పరిస్థితి. రాజధాని నిర్మాణం పూర్తి అంటే కేవలం నాలుగు భవనాలు నిర్మించితే సరిపోదు. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా కావాలి. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం సహకరిస్తుంది కాబట్టి గుడ్డిలో మెల్ల. కానీ ఎన్ని కోట్లని అప్పులు తెచ్చి అక్కడ అభివృద్ధి చేస్తారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నఅందకుంటే ఇలా చేయండి మరో మూడేళ్లలో ఎన్నికలు... ఎందుకంటే మరో మూడేళ్లలో మళ్లీ ఎన్నికలు వస్తాయి. అప్పుడు కూటమిలో ఉన్నప్పటికీ ఈసారి రాజకీయ అవసరం బీజేపీకి వచ్చే ఎన్నికల్లో ఉండొచ్చు. ఉండకపోవచ్చు. రాజకీయ అవసరం, టీడీపీ మద్దతు అవసరమైతేనే రాజధాని నిర్మాణానికి కేంద్రం సహకరిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అదీ నిధులు ఇచ్చి కాదు.. రుణాలు తీసుకోవడంలో వెసులుబాటు మాత్రమే. కానీ వచ్చే ఎన్నికల్లో మోదీ పార్టీకి బంపర్ మెజారిటీ వచ్చి ఏపీ పార్టీల రాజకీయ అవసరం లేకపోతే మాత్రం రాజధాని కాదు కదా.. ఏపీ వైపు కూడా కేంద్ర ప్రభుత్వం చూసే అవకాశముండదు. అందుకే రాజధాని నిర్మాణం మాత్రం చంద్రబాబుకు ఒక సవాల్ అని చెప్పాలి. చెప్పినంత సులువు కాదు. ఆదేశాలు ఇచ్చినంత ఈజీ కాదు. అన్నీ సహకరించాలంటే అందుకు చాలా సమయం కావాలి. కావాల్సిన నిధులు కావాలి. మరి ఇవన్నీ దక్కాలంటే ఎన్నేళ్లన్నది మాత్రం ఎవరికీ తెలియదు.

# కొత్త నేతలపై దృష్టి...

విజయవాడ, నవంబర్ 18 (భారత శక్తి):

వైసీపీ అధినేత జగన్ కు ఒక అభిప్రాయం మాత్రం మైండ్ లో నుంచి ఇంకా పోలేదు. దారుణమైన ఓటమి తర్వాత కూడా జగన్ మాత్రం ఆ మైండ్ సెట్ ను మార్చుకోవడం లేదు. అదే తన బొమ్మతోనే గెలుస్తారనుకోవడం. అది జగన్ భ్రమ. 2019లో గెలిచింది తనవల్లనేనన్న భ్రాంతి నుంచి జగన్ ఇంకా బయటపడటం లేదు. నాడు జగన్ పార్టీ గెలుపునకు అనేక కారణాలున్నాయి. తెలుగుదేశం పార్టీ ఒంటరిగా పోటీ చేయడం, జనసేన మరో కూటమితో జట్టు కట్టడం, బీజేపీ సొంతంగా పోటీ చేయడం ఇలా జగన్ కు 2019 ఎన్నికలు అలా కలసి వచ్చాయి. జగన్ పాదయాత్ర కొంత మేరకు పనిచేసి ఉండవచ్చు. కానీ నియోజకవర్గాల్లో అభ్యర్థులే జయాపజయాలకు కీలకమని ఎన్నో ఎన్నికలు తేల్చి చెప్పాయి. ఆంధ్రప్రదేశ్ అందులోనూ విభజన తర్వాత పూర్తిగా కులాల వారీగా చీలిపోయింది. సామాజికవర్గాల వారీగా ఓటర్లు చీలిపోయి ఉన్నారు. అలాగని ప్రతి సామాజికవర్గంలో గంపగుత్తగా ఓటర్లు జగన్ కే పట్టం కట్టరు. చంద్రబాబుకు కూడా జై కొట్టరు. కానీ స్థానికంగా వారికి అందుబాటులో ఉండే ఎమ్మెల్యే అభ్యర్థులే కీలకమవుతారు. మొన్నటి ఎన్నికల్లో కేవలం పదకొండు సీట్లు మాత్రమే రావడానికి జగన్ ప్రభుత్వ పరంగా తీసుకున్న నిర్ణయాలు యాభై శాతం ఉంటే.. మిగిలిన యాభై శాతం ఓటమి స్థానిక ఎమ్మెల్యేల పనితీరుపైనే ఉందన్నది కూడా వాస్తవం. అందుకే ఎమ్మెల్యే అభ్యర్థులే కీలకం. పార్టీ, పార్టీ అధినేత పది శాతం వరకూ మాత్రమే విజయానికి ప్లస్ గా మారతారు. .. అందకుంటే ఇలా చేయండి పాదయాత్ర చేసినందున... మిగిలిన విషయాల్లో మాత్రం స్థానిక రాజకీయాలే ప్రభావితం చేస్తాయి. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించడం, స్థానికంగా ఉండే సమస్యలపై గళం విప్పడం, వారి వ్యక్తిగత సమస్యలను సత్వరమే పరిష్కరించడం, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ లంచాల బారిన పడటం వంటివి ఎక్కువగా ఎన్నికల్లో ప్రభావితం చేస్తాయి. అందుకే వైసీపీ అధినేత జగన్ కూడా తాను మళ్లీ పాదయాత్ర చేస్తే అధికారంలోకి వస్తామని అనుకోవడం ఒక రకంగా పార్టీకి తన బొమ్మే ఫైనల్ అని తేల్చి చెప్పడమేనంటున్నారు. పాదయాత్ర వల్లనే గతంలో కొందరు అధికారంలోకి ఉండివచ్చు. కానీ కేవలం పాదయాత్ర వల్లనే అధికారంలోకి రారన్నది కూడా అనేక రాష్ట్రాల్లో స్పష్టమయింది. బీహార్ లో ప్రశాంత్ కిషోర్, మధ్యప్రదేశ్ లో నాడు దిగ్విజయ్ సింగ్ పాదయాత్రలు చేసినా అధికారంలోకి రాలేకపోయిన విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ స్థాయిలో మంచి నాయకత్వాన్ని ఎంపిక చేయడమే విజయానికి అసలు మార్గమని పలువురు సూచిస్తున్నారు.

# డ్రగ్స్ మూలాలు పెకిలించివేయాలి నిరంతరం విస్తృత తనిఖీలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల మూలాలను పెకిలించివేయాలని, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, శిశు సంక్షేమ, విద్య తదితర శాఖల అధికారులతో జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాతుతూ మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో విస్తృత తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు రాసిన చీటీ లేకుండా మత్తు మందులను, ఇంజక్షన్లను మెడికల్ షాపుల్లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మెడికల్ దుకాణాలలో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో స్నేహిత కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విస్తృత అవగాహన కొనసాగించాలని అన్నారు. అవగాహన కార్యక్రమాల్లో పోలీసులను భాగస్వాములను చేయాలని తెలిపారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ.. మత్తు పదార్థాల నిర్మూలనకు నిత్యం గస్తీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఏపీలో భారీగా ఉద్యోగాలు..

## జాబ్ క్యాలెండర్ రెడీ

విజయవాడ, నవంబర్ 18 (భారత శక్తి):

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయనుంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను గుర్తించి, ఊఖీటూ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. దాదాపు 99 వేల వరకు నేరుగా నియామకాలకు ఖాళీలున్నాయని అంచనా. రెవెన్యూ, ఉన్నత విద్య, పురపాలక, పంచాయతీరాజ్ వంటి శాఖల్లో వేలాది ఉద్యోగాలు భర్తీ కానున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను గుర్తించి, వాటి వివరాలను సేకరిస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా, మంజూరైన పోస్టులు, ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థానాలు, కాంట్రాక్టు ఉద్యోగుల వివరాలను సేకరించి, ఆర్థిక శాఖ ఆధ్వర్యంలోని నిధి హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. కొన్ని ప్రభుత్వ విభాగాలు తమ వివరాలను ఇప్పటికే ఈ పోర్టల్‌లో నమోదు చేశాయి. మరికొన్ని విభాగాలు ఇంకా ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది. మంజూరైన పోస్టులు, ఖాళీల వివరాలను పోర్టల్‌లో పొందుపరిచారు. ఈ వివరాలను ఆయా శాఖల అధిపతులు ధృవీకరించాల్సి ఉంటుంది.ఏపీ ప్రభుత్వ శాఖల్లో ప్రాథమికంగా దాదాపు 30 శాతం వరకు ఉద్యోగ ఖాళీలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఖాళీలలో కొన్నింటిలో ప్రస్తుతం కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇప్పటివరకు, 157 ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన మంజూరైన పోస్టులు, ఖాళీల వివరాలను నిర్ధారించారు. ఈ సమాచారం ఆధారంగానే ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను రూపొందించనుంది. దాదాపు 99వేల వరకు ఖాళీలు నేరుగా నియామకాల (డీఆర్)కు వచ్చేవి ఉన్నాయి. 24 విభాగాల్లో ఖాళీలకు సంబంధించిన వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది. మరో 21 శాఖల వివరాలు నమోదు చేయడం ప్రాసెస్‌లో ఉంది. ఈ ప్రక్రియ పూర్తయితేనే ఖాళీల లెక్క తేలుతుందంటున్నారు. నిరుద్యోగ యువతతో నేరుగా నియామకాలకు వచ్చే వాటిని చేస్తారు.. కొన్ని పోస్టులను నిబంధనల ప్రకారం ఇన్ సర్వీసు పదోన్నతులతో నింపుతారు.రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో వేలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. రెవెన్యూ శాఖలో మొత్తం 13 వేల ఖాళీలుంటే, ఏడు హెచ్ఓడీలు 4,787 ఖాళీలను గుర్తించారు. వీటిలో 2,552 నేరుగా నియామకాలకు కేటాయించారు. ఉన్నత విద్యా శాఖలో 7 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విశ్వవిద్యాలయాల్లో 3 వేలకు పైగా ఉన్న ఖాళీలను కోర్టు కేసుల సమస్యలు తొలగించి భర్తీ చేయడానికి చర్యలు మొదలుపెట్టారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో ఉన్న 27 వేల ఖాళీల్లో దాదాపు 23 వేల ఉద్యోగాలను నేరుగా నియామకాల ద్వారా భర్తీ చేయాల్సి ఉంది. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగంలో 4 వేలకు పైగా ఖాళీలు గుర్తించగా, వాటిలో 2,600 నేరుగా నియామకాలకు వస్తాయి. వ్యవసాయ శాఖలో 3 వేలకు పైగా ఖాళీలుంటే, వాటిలో 2,400 డీఆర్ పోస్టులు. పంచాయతీరాజ్ శాఖలో నేరుగా నియామకాలకు 26 వేల వరకు పోస్టులు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. మరో మూడు వేల పోస్టులను ఇప్పటికే ఉద్యోగాలు చేస్తున్నవారికి పదోన్నతుల ద్వారా భర్తీ చేస్తారు. మహిళ, శిశు, విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్ విభాగంలో 2,400 ఖాళీలున్నాయి. వీటిలో 1,820 నేరుగా నియామకాలకు కేటాయించారు.24 ప్రభుత్వ విభాగాలు, ముఖ్యంగా పాఠశాల విద్యా శాఖ, తమ వద్ద ఉన్న మంజూరు పోస్టులు, ఖాళీల వివరాలను ఇంకా ఖరారు చేయలేదు. దీనివల్ల దాదాపు 30 వేల వరకు పాఠశాల విద్యలో బోధన, బోధనేతర ఖాళీలు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ విభాగంలో నేరుగా నియామకాలకు 10 వేల పోస్టులు సిద్ధంగా ఉన్నాయి. ఏపీఎస్పీ, ఇంటర్మీడియట్ విద్య, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్, కర్నూలు జలవనరుల ప్రాజెక్టులు, దేవాదాయ, కడప జలవనరుల శాఖ ప్రాజెక్టులు, ప్రజా గ్రంథాలయాలు, ఏపీ భవన్, ఎన్‌సీసీ, ప్రింటింగ్ స్టేషనరీ, స్టోర్స్ పర్చేజ్ వంటి అనేక విభాగాలు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు.

# కారావాన్ టూరిజానికి రెడీ

విశాఖపట్టణం, నవంబర్ 18 (భారత శక్తి):

రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా కారవాన్




టూరిజం ప్రోత్సహిస్తోంది. అల్లూరి జిల్లాలో కారవాన్ టూరిజం, కారవాన్ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. ఈ క్రమంలోనే ట్రయల్ రన్‌లో భాగంగా హైదరాబాద్ నుంచి ఆదివారం లంబసింగికి కారవాన్ వాహనం చేరుకుంది. కారవాన్ ట్రయల్ రన్ సక్సెస్ అయితే భవిష్యత్తులో లంబసింగి, తాజంగిలో వీటిని ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధి కోసం సరికొత్త ప్రణాళికలు రచిస్తోంది. హోంస్టేలు, కారవాన్లు వంటి వినూత్న విధానాల ద్వారా సందర్శకులను కట్టిపడేయాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే అల్లూరి సీతారామరాజు జిల్లాలోనే హోంస్టేలు, కారవాన్ టూరిజాన్ని అధికారులు ప్రోత్సహిస్తున్నారు. ఇందులో భాగంగా అల్లూరి జిల్లాలో కారవాన్ టూరిజం ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ఓ కారవాన్ ఆదివారం లంబసింగి చేరుకుంది. ఈ కారవాన్ వాహనంలో మూడు కుటుంబాలు ఉండేలా ఏర్పాట్లు చేశారు. అన్ని సౌకర్యాలు కల్పించారు. ట్రయల్ రన్‌లో భాగంగా కారవాన్ వాహనాన్ని హరిత రిసార్టు అధికారులు పరిశీలించారు. అలాగే అల్లూరి జిల్లాలో కారవాన్ టూరిజానికి ఉన్న అవకాశాలు, ప్రదేశాలు, వనరులను కారవాన్ నిర్వాహకులకు వివరించారు. ఈ ట్రయల్ రన్ విజయవంతమైతే.. వచ్చే రోజుల్లో ఇలాంటి వాహనాలను లంబసింగి, తాజంగిలోనూ అందుబాటులోకి తేనున్నారు.మరోవైపు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని లంబసింగి, తాజంగి ప్రాంతాల్లో కారవాన్ టూరిజ ప్రాజెక్టులు అమలుచేయాలని ప్రభుత్వం ప్రాథమికంగా గుర్తించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ప్రాంతాల్లో అవసరమైన ప్రదేశాలను కూడా ఇప్పటికే ఎంపిక చేశారు. రెవెన్యూశాఖ కూడా అవసరమైన స్థలాలను గుర్తించారు. మరోవైపు కారవాన్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రైవేట్ ఆపరేటర్లకు ప్రోత్సాహకాలు కూడా అందించనుంది. 2029 నాటికి ఏపీలో 150 కారవాన్ వాహనాలు, 25 వరకూ కారవాన్ పార్కులు ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. అందుకు అనుగుణంగా కారవాన్ పాలసీని కూడా తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ఏపీలో రిజిస్ట్రేషన్ చేసుకునేకారవాన్ వాహనాలకు లైఫ్ ట్యాక్స్ మినహాయింపుకూడా ఇవ్వనున్నారు.రిజిస్ట్రేషన్ చేసుకున్న మొదటి 25 వాహనాలకు వంద శాతం లైఫ్‌టాక్స్ మినహాయింపు ఉంటుంది. మూడు లక్షల రూపాయల వరకూ లైఫ్ ట్యాక్స్ మినహాయిస్తారు ఆ తర్వాత 13 వాహనాలకు 50 శాతం.. అనంతరం రిజిస్ట్రేషన్ చేసుకునే 12 వాహనాలకు 25 శాతం లైఫ్ టాక్స్ మినహాయింపు ఉంటుంది. అలాగే ఏడేళ్లపాటు రాష్ట్ర జీఎస్టీ వెనక్కి చెల్లిస్తారు.మరోవైపు కారవాన్ పార్కుల అభివృద్ధి కోసం పర్యాటకాభివృద్ధి సంస్థకు చెందిన స్థలాలను కూడా కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కారవాన్ వాహనాలను పార్కింగ్ చేసుకోవటంతో పాటుగా వసతి, భోజన సదుపాయాన్ని కారవాన్ పార్కులలో ఏర్పాటు చేయనున్నారు. రవాణా సౌకర్యం లేని మారుమూలల్లో ఉన్న ప్రకృతి అందాలను కూడా ఆస్వాదించేలా పర్యాటకుల కోసం ఈ కారవాన్ టూరిజం ఆలోచన చేశారు.

# వంగవీటి ఫ్యామిలీకి కాపు కాస్తారా...

కాకినాడ, నవంబర్ 18 (భారత శక్తి):

ఏపీ రాజకీయాల్లో కాపులు ఎప్పుడు ప్రత్యేక స్థానమే. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి వారి ప్రస్తావన ప్రత్యేకంగా ఉంటుంది. వారి ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ ప్రకటనలు కూడా వస్తాయి. ఎందుకంటే ఏపీలో సంఖ్యా బలంగా కాపులు అధికం కాబట్టి. అందుకే వారిపై ప్రభావం చూపే ఏ అవకాశాన్ని రాజకీయ పార్టీలు విడుచుకోవు. కాపులు ఏ పార్టీకి వెన్నుదన్నుగా ఉంటే ఆ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం. చాలా సందర్భాల్లో కూడా ఇది చూసాం. మిగతా సామాజిక వర్గాలకు భిన్నంగా ఉంటుంది కాపుల వైఖరి. సీఎం వంటి పోస్టులు దక్కలేదన్న ఆందోళన, ఆవేదన ఆ సామాజిక వర్గంలో ఉంది. అయితే దానిని కొంతవరకు నెరవేర్చారు పవన్ కళ్యాణ్. ఏపీ రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర చాటుకొని డిప్యూటీ సీఎం హోదా వరకు వెళ్లారు. ఈ రాష్ట్రానికి ఏకైక డిప్యూటీ సీఎం గా ఉంటూ చంద్రబాబుతో సమానంగా తన పవర్ను వాడుతున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ టిడిపి తో కలిసి వెళ్తారు. బిజెపిని కలుపుకొని పోటీ చేస్తారు. దీంతో కాపు సామాజిక వర్గం కూటమి వైపు తప్పకుండా ఉంటుంది. అయితే దానికి విరుగుడు చర్యలుగా జగన్మోహన్ రెడ్డి దిగ్గజ కాపు నేతల కుటుంబాలను తన వైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా వంగవీటి మోహన్ రంగ కుమార్తె ఆశా కిరణ్ రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఆమె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ప్రచారం ప్రారంభం అయింది.కాపులు అంటే ముందుగా గుర్తొచ్చే పేరు ముద్రగడ పద్మనాభం. ఎందుకంటే ఆయన రాజకీయ నాయకుడిగానే కాకుండా కాపు రిజర్వేషన్ ఉద్యమ నేతగా గుర్తింపు పొందారు. కాపులకు రాజకీయంగా ప్రాతినిధ్యం దక్కడంతో పాటు రిజర్వేషన్లు సైతం కల్పించాలని పోరాడారు. ఈ క్రమంలో ఆయన పోరాటం పక్కకు వెళ్ళింది. ఇప్పుడు ప్రత్యేక పరిస్థితుల్లో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి గా చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ప్రకటించారు. అయితే కాపుల్లో ముద్రగడ పద్మనాభం ప్రభావం క్రమేపి తగ్గింది అన్నది వాస్తవం. ఎందుకంటే 2024 ఎన్నికల్లో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపడమే కాదు.. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ను ఓడిస్తానని శపథం చేశారు. పవన్ ఓడిపోకుంటే తాను పేరు మార్చుకుంటానని కూడా ప్రకటించారు. వైసీపీ దారుణంగా ఓడిపోవడంతో తన పేరు మార్చుకున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో రాజకీయాల్లో యాక్టివ్ తగ్గించారు.అయితే ముద్రగడ ప్రయోగం విఫలం కావడంతో జగన్మోహన్ రెడ్డిపునరాలోచనలో పడ్డారు. టిడిపిలో ఉన్న వంగవీటి మోహన్ రంగా కుమారుడు రాధాకృష్ణను వైసీపీలోకి



రప్పించేందుకు ప్రయత్నించాడు. అవి వర్క్ అవుట్ కాకపోయేసరికి మోహన్ రంగ కుమార్తె ఆశాకిరణ్ వైపు చూసినట్లు తెలుస్తోంది. రాజకీయంగా సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ సీటును కానీ.. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వంగవీటి కుటుంబ అవసరం జగన్మోహన్ రెడ్డికి ఉంది. అందుకే ఈ ఓపెన్ ఆఫర్ చేసినట్లు సమాచారం. అయితే ప్రస్తుతానికి రంగా రాధా మిత్రమండలి ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టి.. 2029 ఎన్నికలకు ముందు వైసీపీలో చేరాలని అంగీకారం కుదిరినట్లు సమాచారం.ఇప్పుడున్న పరిస్థితుల్లో కాపు సామాజిక వర్గం మద్దతు జగన్మోహన్ రెడ్డికి చాలా అవసరం. ఎందుకంటే కాపులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ను తమ ఐకానిక్ లీడర్ గా భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ లో తమ సామాజిక వర్గ విజయాన్ని చూసుకుంటున్నారు. 2019 నుంచి 2024 మధ్య వైసీపీ పాలనలో తమకు ఎదురైన పరిణామాలు కాపు సామాజిక వర్గానికి తెలుసు. అందుకే జగన్ ప్రయత్నాలు వర్క్ అవుట్ అయ్యే అవకాశం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు కానీ వంగవీటి మోహన్ రంగ కుమార్తె ఆశాకిరణ్ వైసీపీలో చేరితే మాత్రం అది కుటుంబాన్ని చీల్చినట్టే. వంగవీటి కుటుంబాన్ని చీల్చడం ద్వారా కొత్త విమర్శను ఆయన ఎదుర్కోవడం ఖాయం. చూడాలి మరి ఏం జరుగుతుందో..?

# పరాకాష్టకు చేరిన ప్రతీకారం...

న్యూఢిల్లీ నవంబర్ 18,



మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా కు బంగ్లాదేశ్ కోర్టు మరణశిక్ష విధించింది. అక్కడ జరిగిన అల్లర్లకు హసీనా ప్రధాన కారణమని భావిస్తూ కోర్టు ఈ శిక్ష విధించింది. అంతేకాదు భారతదేశంలో తలదాచుకున్న ఆమెను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం కోరింది. సోమవారం జరిగిన ఈ పరిణామాలు ఒక్కసారిగా చర్చకు దారి తీసాయి. వాస్తవానికి గత ఆగస్టు నుంచి హసీనా మన దేశంలో ఉంటున్నారు.. ఇంగ్లాండ్ దేశానికి శరణార్థిగా వెళ్లడానికి ఆమె దరఖాస్తు చేసుకున్నారు. అయినప్పటికీ అక్కడి ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు. దీంతో ఆమె భారత దేశంలోనే ఉండిపోవాల్సి వస్తోంది.ప్రస్తుతం బంగ్లాదేశ్ లో విపరీతంగా అల్లర్లు చోటుచేసుకుంటున్నాయి. తాత్కాలిక యూనస్ ప్రభుత్వం మీద అక్కడి ప్రజలతో నమ్మకం పోయింది.. అక్కడి పోలీసులకు విస్తృతమైన అధికారాలు ఇవ్వడం ప్రజలకు నచ్చడం లేదు. దీనికి తోడు అవినీతి పెరిగిపోయింది.. అంతర్జాతీయ నోబెల్ బహుమతి సాధించిన యూనస్ పరిపాలన విషయంలో ఆ స్థాయిలో పట్టు సాధించలేకపోతున్నారు. దీంతో ప్రజలకు ఉన్న ఆశలు అడియాసలు అవుతున్నాయి. అక్కడి ప్రజలు వీధులలోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్నారు. పాలనలో వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి యూనస్ ప్రభుత్వం చేయని పని అంటూ లేదు. అమెరికా చేతిలో కీలుబొమ్మగా మారిపోయిన బంగ్లాదేశ్.. పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తోంది. ముఖ్యంగా అమెరికాకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటోంది. అయితే ఇది అక్కడి ప్రజలకు ఏమాత్రం నచ్చడం లేదు. దీంతో హసీనా ప్రస్తావన మళ్ళీ అక్కడ వస్తోంది. ఆమె ఎక్కడ జనాల్లో సానుభూతి పెంచుకుంటారేమోనని.. ప్రజలకు ఆమె వైపు దృష్టి మరలుతుందోనని భావించి.. యునస్ ప్రభుత్వం హసీనాకు వ్యతిరేకంగా అభియోగాలను మోపిందని.. కోర్టులో ప్రభుత్వం తరఫున బలంగా వాదించిందని.. దీంతో కోర్టు కూడా ఆమెకు మరణశిక్ష విధించిందని అంతర్జాతీయ మీడియా ద్వారా తెలుస్తోంది.హసీనా మన దేశంలో ఉండడం బంగ్లాదేశ్ ప్రభుత్వానికి ఏమాత్రం నచ్చడం లేదు. పైగా ఇప్పుడు బంగ్లాదేశ్ అమెరికా కు అనుకూలంగా మారిపోయింది. ఈ నేపథ్యంలో కొంతకాలంగా భారత్ అమెరికాకు దూరంగా జరగడం మొదలుపెట్టింది. ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకున్న అక్కడి తాత్కాలిక ప్రభుత్వం అమెరికా మెప్పును మరింత పొందడానికి రకరకాలుగా ప్రయత్నాలు చేస్తోంది.. ఈ క్రమంలోనే హసీనా కు మరణశిక్ష విధించేలా అక్కడి ప్రభుత్వం పావులు కదిపినట్టు వార్తలు వస్తున్నాయి. హసీనాకు మరణశిక్ష విధించిన తర్వాత ఆమెను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం కోరింది. అయితే బంగ్లాదేశ్ విన్నపాన్ని భారత్ తిరస్కరించింది. బంగ్లాదేశ్లో ప్రజాస్వామ్యం, శాంతి, సామరస్యం ఏర్పాటుకు తాము కృషి చేస్తామని.. హసీనాను అప్పగించే విషయంలో తాము తొందరపాటు నిర్ణయం తీసుకోబోమని భారత్ స్పష్టం చేసింది. మరోవైపు 1967లో హసీనాకు సరిగా నవంబర్ 17న వివాహం జరిగింది. అదేరోజు బంగ్లాదేశ్ కోర్టు ఆమెకు మరణశిక్ష విధించడం విశేషం. అయితే ఇందులో కుట్ర కోణం ఉందని.. కావాలని ఇలా చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# మళ్లీ తెరపైకి విశాఖ స్టీల్ ప్లాంట్

విశాఖపట్టణం, నవంబర్ 18 (భారత శక్తి):

విశాఖ స్టీల్ ప్లాంట్ వ్యవహారం మరోసారి హాట్ టాపిక్ అవుతోంది. పనిచేస్తున్న ఉద్యోగుల విషయంలో టార్గెట్లు ఇచ్చింది యాజమాన్యం. చెప్పిన పనికి, ఆదేశించిన లక్ష్యానికి మేరకు జీతాల చెల్లింపు ఉంటుందని తేల్చి చెప్పింది. ఒక విధంగా చెప్పాలంటే ప్రైవేట్ సంస్థల ఫార్ములాను తెరపైకి తెచ్చింది. దీనిపై స్టీల్ ప్లాంట్ ఉద్యోగ సంఘాలు మండిపడుతున్నాయి. ఇది ప్రైవేటీకరణకు ఉద్దేశించిన నిర్ణయమని తప్పుపడుతున్నాయి. అయితే అందులో తప్పేముందని.. ఉత్పత్తి పెరగాలంటే ప్రతి ఉద్యోగి పని చేయాల్సి ఉంటుందని తేల్చి చెప్పినట్లు అయింది. ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు స్టీల్ ప్లాంట్ ఉద్యోగులపై అసహనం వ్యక్తం చేసినట్లు ప్రచారం నడిచింది. ఇప్పుడు ఉత్పత్తి పెంపునకు సంబంధించి లక్ష్యాలు విధించడం సైతం అనుమానాలకు తావిస్తోంది. అయితే ఇది కంపెనీ వృద్ధి కోసమేనని.. స్టీల్ ప్లాంట్ ఉన్న పరిస్థితిని అధిగమించేందుకేనని విశ్లేషణలు వస్తున్నాయి. అయితే ఇప్పటివరకు విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో అనేక ప్రయోగాలు చేసింది యాజమాన్యం. అయితే ఉత్పత్తి పెరగకపోవడానికి మానవ తప్పిదాలు ఉన్నాయని భావించి ఈ లక్ష్యాలను విధించినట్లు తెలుస్తోంది.ప్రపంచంలోనే విశాఖ స్టీల్ ప్లాంట్ చాలా గుర్తింపు ఉంది.. ఇక్కడ స్టీల్ నాణ్యమైనదిగా గుర్తించి ఎక్కువగా అమ్మకాలు జరుగుతుంటాయి. అమ్మకాలకు తగ్గట్టు ఇక్కడ ఉత్పత్తి జరగడం లేదు. కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసిన ఉత్పత్తి పెరగడం లేదు. ఎన్నో రకాల ఉత్పత్తి ప్రయోగాలు చేస్తున్న ఫలితం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో యాజమాన్యం ఉద్యోగులకు స్పష్టమైన ఆదేశాలు




ఇచ్చింది. ఉత్పత్తి పెంపుదలకు సంబంధించి లక్ష్యాలను విధించింది. అయితే దీనిని వ్యతిరేకిస్తున్నాయి ఉద్యోగ సంఘాలు. కానీ కేంద్ర ప్రభుత్వ ఆలోచన వేరేలా ఉంది.కేంద్రంలో మోదీ నేతృత్వంలోని బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అవుతోంది. దేశంలో ప్రైవేటు స్టీల్ ప్లాంట్లకు గనుల కేటాయింపు జరుగుతోంది. కానీ విశాఖ స్టీల్ ప్లాంట్ కు గనుల కేటాయింపు జరగకపోవడంపై ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ విషయంలో ప్రభుత్వ వాదన వేరేలా ఉంది. సమయానుకూలంగా స్టీల్ ఉత్పత్తులు ఇవ్వలేకపోతున్నామని.. ఇప్పుడు పని చేస్తున్న వారిలో కాంట్రాక్టు సిబ్బంది మాత్రమే మెరుగైన సేవలందిస్తున్నారని.. శాశ్వత ఉద్యోగులు సక్రమంగా పనిచేయడం లేదని.. వారు పనిచేస్తే ఉత్పత్తి ఎక్కడికో వెళ్లేదని కేంద్ర ప్రభుత్వం వాదిస్తోంది.

# రాజకీయాలకు అక్బరుద్దీన్ గుడ్ బై

హైదరాబాద్, నవంబర్ 18 (భారత శక్తి):

ఎంఐఎం శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ రాజకీయాల నుంచి విరమించుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఆయన బలమైన సంకేతాలు ఇచ్చారు. అయితే ఆయన తన రాజకీయ వారసత్వాన్ని కుమారుడు నూరుద్దీన్ కు అప్పగించాలని దాదాపుగా నిర్ణయం తీసుకున్నట్లు కనపడుతుంది. ఇటీవల ఆయన ఒక కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలు ఇందుకు అద్దం పడుతున్నాయి. ఆరోగ్య కారణాల రీత్యానే రాజకీయాల నుంచి ఆయన తప్పుకుని పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని భావిస్తున్నారు. ఇప్పటికే ఆయన తన కుమారుడు నురద్దీన్ ఒవైసీని తన వెంట తిప్పుకుంటున్నారు. అతనికే రాజకీయ వారసత్వ బాధ్యతలను అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో చాంద్రాయణ గుట్ట నుంచి నురుద్దీన్ ఒవైసీని పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే స్థానానికి ఆయన బ్యాకప్ నామినీగా ఉన్నాడు.అక్బరుద్దీన్ చాంద్రాయణగుట్ట శాసనసభ నియోజకవర్గం నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయనకు మంచి నాయకుడిగా పేరుంది. అసెంబ్లీలో, బయట ఆయన ప్రసంగాలకు పిచ్చి ఫ్యాన్స్ ఉన్నారు. అయితే 2011లో అక్బరుద్దీన్ ఒవైసీపై జరిగిన దాడి తర్వాత ఆయనకు తరచూ ఆరోగ్యకరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శరీరంలో ఉన్నబుల్లెట్ అలాగే ఉంది. దీంతో ఆయన తరచూ ఆసుపత్రులకు వెళ్లి ఆరోగ్య పరీక్షలతోపాటు చికిత్స చేయించుకోవాల్సి వస్తుంది.

# బీసీలను ఎన్నాళ్లు... చట్టబద్ధత సాధ్యమేనా

హైదరాబాద్, నవంబర్ 18,

బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాత స్థానిక ఎన్నికలకు వెళ్తామని గతంలో చాలెంజ్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అవి సాధ్యం కాకపోవడంతో ఎలా ముందుకెళ్లాలా అన్నదానిపై కిందా మీదా పడుతోంది. సాధ్యం కావడం లేదు అని ప్రజలు చెప్పడానికి మొహమాట పడుతోంది. అలాగే మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోంది. తెలంగాణలో బ్యాక్‌వర్డ్ క్లాసెస్లకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేసిన కాంగ్రెస్ హామీ, ఇప్పుడు తీవ్ర వివాదాస్పదమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ హామీని "కామారెడ్డి డిక్లరేషన్"గా ప్రకటించి, ఃఅల ఓటు బ్యాంకును సృష్టించుకుంది. కానీ, తాజా హైకోర్టు స్టే, సుప్రీంకోర్టు తిరస్కారాలు, ఆర్థిక-చట్టపరమైన సమస్యల మధ్య, "ఇది సాధ్యమే కాదని " క్లారిటీ వస్తోంది. తెలంగాణలో ఃఅలు 56 శాతం జనాభా ఉన్నారు. కులగణనలో ఇది తేల్చారు. కానీ 29 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఇవి ఉద్యోగ, విద్య అవకాశాల్లో. రాజకీయంగా అయితే స్థానిక ఎన్నికల్లో 25 శాతం రిజర్వేషన్ మాత్రమే ఉంది. కాంగ్రెస్ 'కామారెడ్డి ఃఅ డిక్లరేషన్'లో ఃఅలకు 42% రిజర్వేషన్లు, కులగణన చేస్తామని ప్రకటించారు. కులగణన చేశారు. హౌస్-టు-హౌస్ డేటా కలెక్షన్ చేశారు. ఃఅలు 56.33% అని రిపోర్ట్ వచ్చింది. ఈ డేటా ఆధారంగా అసెంబ్లీలో రెండు బిల్లులు పాస్ చేశారు. విద్య, ఉద్యోగ లోకల్ బాడీల్లో 42% ఃఅ కోటా కల్పించారు. కానీ సుప్రీంకోర్టు పెట్టిన 50% కోటాను దాటిపోతుంది. బిల్లులు ఆమోదించాలని ఆగస్టులో రేవంత్ ఢిల్లీలో ధర్నా కూడా చేశారు. చివరికి జీవో ఇచ్చారు. ? జీవోపై హైకోర్టు స్టే ఇచ్చింది. ప్రభుత్వం సుప్రీంకోర్టులో ాఒఖ ఫైల్ చేసింది. ఆ ఎస్ఎల్పీని సుప్రీంకోర్టు కొట్టి ఢిల్లీలో ధర్నా చేసినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి రాహుల్ ను ప్రధానిని చేసుకుని బిల్లును ఆమోదించుకుంటామని ప్రకటించారు. అంటే ఆయనకు ఇప్పుడల్లా లీగల్ గా రిజర్వేషన్లు రావని క్లారిటీ ఉన్నట్లే. అయితే బిల్లులు ఆమోదించడం లేదని కేంద్రాన్ని నిందిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "42% కోటా సైంటిఫిక్, ఃఅల హక్కు. బిజేపీ కేంద్రం బిల్లులు పెండింగ్‌లో పెట్టి ఃఅలను మోసం చేస్తోంది" అని ఆరోపిస్తున్నారు. కానీ న్యాయపరంగా ఊరట లభించలేదు. ప్రభుత్వం సుప్రీంకోర్టులో ాఒఖ ఫైల్ చేసింది, కానీ ాఅ "హైకోర్టు స్టే సరైనది" అని తిరస్కరించింది. సుప్రీం కోర్టు 1992 ఇంద్రా సాహ్ని జడ్జ్‌మెంట్ ప్రకారం 50% రిజర్వేషన్ క్యాప్ పెట్టింది. కానీ తమిళనాడు 69 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్‌లో పెట్టారు. కానీ తెలంగాణకు అది సాధ్యం కాదు. రాజ్యాంగసవరణ అవసరం. అది ఇప్పుడల్లా సాధ్యం కాదు. అందుకే సీఎం రేవంత్ బీసీ రిజర్వేషన్ల అంశంపై.. ప్రజలకు నిజాలు చెప్పి.. పార్ట ?పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం కనిపిస్తోంది. లేకపోతే ప్రజలు ముఖ్యంగా బీసీలు తమను మోసం చేశారని అనుకునే ప్రమాదం ఉంది.

## రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ను విజయవంతం చేయండి:జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

వై ఎస్ ఆర్ కడప, నవంబర్ 18(భారత శక్తి) : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. జిల్లా సచివాలయంలోని సమా వేశపు మందిరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు,డిఆర్వో విశ్వేశ్వర నాయుడు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నవంబర్ 19 న పిఎం కిసాన్ పథకం- అన్నదాత సుఖీభవ రెండవ విడత లో భాగంగా రైతుల ఖాతాలలో నగదు జమ చేయనున్నాయి.. ఈ కార్యక్రమం నకు సంబంధించి గౌ. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబు నాయుడు వై ఎస్ ఆర్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలం లో పాల్గొన నున్నారని తెలిపారు. నవంబర్ 19 న కార్యక్రమం లో మొదట రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ కడప విమానాశ్రయం నకు చేరుకొని హెలికాప్టర్ ద్వారా పెండ్లి మర్రి కి చేరుకొని తదుపరి ముఖ్యమంత్రి గ్రోమోరు ఎరువుల దుకాణ%శీ% లో రైతులతో ముఖాముఖి,అనంతరం రచ్చ బండ వద్ద గౌ.దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి ప్రసంగం ను వర్చువల్ విధానంలో రైతులతో కలిసి పాల్గొన్న అనంతరం రైతులతో ముఖాముఖి లో పాల్గొన నున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు పాల్గొనే అన్ని కార్యక్రమాలకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పాటించేలా సంబంధితాధికారులు చర్యలుచేపట్టాలన్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలనన్నారు. ముఖ్యమంత్రి పర్యటన లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.. రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు జిల్లా పర్యటన లో భాగంగా విధులుకేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు.ముఖ్యమంత్రి



పాల్గొనే ప్రాంతాలల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.భద్రతా,పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.ప్రధానంగా విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఏర్పాట్లతో పాటు పోలీసు,ఫైర్,ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ను కూడా అందుబాటు లో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు.హెలిప్యాడ్, రచ్చబండ వద్ద ఇంటర్నెట్ సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని డి పి ఓ ను ఆదేశించారు.సుందరీకరణ పనులు మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్,అర్జీల స్వీకరణ లకు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు లో భాగంగా పటిష్ఠ బ్యారికేడింగ్ వ్యవస్థను ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు.ఈ సమావేశంలో సి ఎం ఓ భద్రతాధికారి కృష్ణారావు, డ్వామా,డి ఆర్ డి ఏ,మెప్మా పీడీ లు ఆదిశేషారెడ్డి,రాజ్యలక్ష్మి,కిరణ్ కుమార్,కడప,జమ్మలమడుగు, బద్వేలు,పులివెందుల ఆర్డీఓ లు జాన్ ఎర్విన్, సాయి శ్రీ, చంద్ర మోహన్,చిన్నయ్య, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, జెడ్పీ సీఈఓ ఓబులమ్మ, పోలీసు, ఫైర్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయండి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

వైయస్సార్ కడప జిల్లా, నవంబర్ 18(భారత శక్తి): జిల్లాలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఈఆర్ఓలను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని బోర్డ్ రూమ్ హాల్‌లో జరిగిన ప్రత్యేక సమగ్ర సవరణ 2026-పొలిటికల్ పార్టీ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ తో కలసి ఈఆర్ఓలు, రాజకీయ పార్టీ ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియలో ప్రతిపాదించిన కేంద్రాలను స్వయంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం ధృవీకరించి ప్రతిపాదనలు సమర్పించాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓలను ఆదేశించారు. సదరు ప్రతిపాదనలను





రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పునఃపరిశీలన అనంతరం ఎన్నికల కమిషన్‌కు నివేదిక పంపిస్తామన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి ఈఆర్ఓ, ఎఈఆర్ఓ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో 1963 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, కొత్తగా 158 పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు అందాయని తెలిపారు. రేషనలైజేషన్ తర్వాత జిల్లాలో మొత్తం 2121 పోలింగ్ కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయన్నారు.ఇందులో పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పు కోసం 11, పోలింగ్ కేంద్రాల స్థానాల మార్పుకు 19 ప్రతిపాదనలు ఇందులో ఉన్నాయన్నారు.కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు సమయంలో ఒకే కుటుంబ సభ్యులు వేర్వేరు కేంద్రాల్లో ఉండకుండా, అందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల జాబితాలో నమోదు, చేర్పులు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలను ఎన్నికల నిబంధనల మేరకు జాగ్రత్తగా చేపట్టాలని ఆయన ఆదేశించారు.వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు ఈ సందర్భంగా నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, ఈఆర్ఓలు జాన్ ఐర్విన్,చెన్నయ్య, సాయి శ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు హరుణ్ బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ గౌస్ పిర్, బిజెపి నాయకులు, జీఎస్పీ నాయకులు విశ్వనాథ్, లక్ష్మణరావు, బీఎస్పీ నాయకులు గుర్రప్ప, సిపిఐ (ఎం)నాయకులు చంద్రశేఖర్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు శ్రీనివాసులు, సిపిఐ నాయకులు మల్లికార్జున,తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాకు జల సంచాయ్-జన్ భాగీదారి అవార్డు. న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 18 (భారత శక్తి): జాతీయస్థాయిలో విరాజిల్లిన నిర్మల్ జిల్లా ఖ్యాతి,అవార్డు లభించడం పై సంతోషం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.మరోసారి జాతీయ వేదికపై నిర్మల్ జిల్లా ఖ్యాతి విరాజిల్లింది. నిర్మల్ జిల్లాకు జల అవార్డుల్లో భాగంగా, జల సంచాయి-జన్ భాగీదారి అవార్డు లభించింది. మంగళవారం, కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల మీదుగా ఈ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వీకరించారు. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ వేదికయ్యింది. అవార్డు లభించడంపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పందిస్తూ, జిల్లాకు జలసంచాయ్-జన్ బాగీదారి అవార్డు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అధికారుల సమిష్టి కృషి, ప్రజల విలువైన భాగస్వామ్యంతో ఈ ఘన సాధ్యమైందని స్పష్టం చేశారు. అవార్డు రావడానికి కృషిచేసిన అధికారులకు, సహకారాన్ని అందించిన ప్రజలందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు వీరందరికీ చెందుతుందని తెలిపారు. అవార్డు స్వీకరించిన వారిలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో పాటు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి ఉన్నారు.



నిర్మల్ జిల్లాకు జల సంచాయ్- జన భాగీదారి అవార్డు లభించడంపై అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. అవార్డు స్వీకరించిన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## నమాజ్ ఇస్తేమా కమిటీ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎండి ఫరూక్

వైయస్సార్ కడప జిల్లా నవంబర్ 18(భారత శక్తి): వచ్చే ఏడాది జనవరి 23,24,25 తేదీల్లో కడప జిల్లాలో రాష్ట్రస్థాయి ఇస్తేమా కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎం.డి ఫరూక్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించిన నమాజ్ కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎం డి ఫరూక్ హాజరుకాగా కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డిలు



హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ జిల్లా ఎస్పీ సెల్కే నచకేత్ విశ్వనాథన్ పాల్గొన్నారు.రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎం డి ఫరూక్ మాట్లాడుతూ ఇస్తే మా కార్యక్రమాన్ని ఈసారి కడప జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరిలో మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని కార్యవర్గ కమిటీ సభ్యులు అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన మౌలిక వసతుల కల్పనకు అధికారులు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించి రోడ్ మ్యాపు, త్రాగునీరు, విద్యుత్, మెడికల్,ట్రాఫిక్, బందోబస్తు,ఫైర్ సేఫ్టీ,బ్యారికెట్స్ వంటి తదితర అంశాలపై మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఇస్తేమా కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చి ఏడాది జనవరి మూడు రోజులపాటు జరగనున్న రాష్ట్రస్థాయి ఇస్తేమా కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించడానికి పక్క ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే వివిధ శాఖల అధికారులకు మౌలిక వసతులు కల్పనలు, వివిధ రకాల విధులు నిర్వహించడానికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. మా కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని కొప్పర్తి ఏపీఐఐసీ ప్రాంతాన్ని గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ తో పాటు తెలంగాణ, దేశవ్యాప్తంగా ముస్లిం మైనార్టీ పెద్దలు హాజరుకానున్నయని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు కార్యవర్గ సమితీలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వర నాయుడు,కడప ఆర్డీవో జాన్ ఐర్విన్, జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ,కడప కమిషనర్ మనోజ్ రెడ్డి,కార్య వర్గ సభ్యులు స్తానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం 2007 మొదలగు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు"

కడప, నవంబర్ 18(భారత శక్తి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని మరియు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే చెన్నూరు లో గల డ్వాక్రా భవనము నందు "తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం 2007 మొదలగు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు" నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం 2007 రాజ్యాంగం ప్రకారం హామీ ఇవ్వబడిన మరియు గుర్తించబడిన తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజెన్ల నిర్వహణ మరియు సంక్షేమానికి చట్టబద్ధమైన రక్షణను అందిస్తుంది, ఇది రాష్ట్రంలో 22 9 2008 నుండి అమల్లోకి వస్తుంది, తమిళనాడు తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజెన్ల నిర్వహణ మరియు సంక్షేమ నియమాలను కూడా రూపొందించి 31 12 2009 న నోటిఫై చేశారు. ఈ చట్టం కింద స్వీకరించిన పిటిషన్లను త్వరగా పరిష్కరించడానికి ప్రతి సబ్ డివిజన్లో రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన ఒక ట్రిబ్యునల్



ఏర్పాటు చేయబడింది ఇది వృద్ధులు మరియు తల్లిదండ్రుల పిల్లలు చట్టపరమైన వారసుల నుండి భరణం మొత్తాన్ని పొందేందుకు వీలుగా ఉంటుంది, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులు నిర్వహణ అధికారులుగా మరియు సయోధ్య అధికారులుగా వ్యవహరిస్తారు, ట్రిబ్యునల్ ఆదేశాలకు వ్యతిరేకంగా అప్పీలను విచారించడానికి ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక అప్పిలేట్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయబడింది. సీనియర్ సిటిజన్ లేదా తల్లిదండ్రులు తమ సొంత సంపాదనతో లేదా తమ ఆస్తితో తమను తాము పోషించుకోలేని స్థితిలో ఉంటే పిల్లలు చట్టపరమైన వారసుల నుండి భరణం మొత్తాన్ని పొందడానికి చట్టంలోని సెక్షన్ 5 కింద దరఖాస్తు చేసుకునే హక్కు కలిగి ఉంటారు. ఈ చట్టం కింద నెలవారీ బత్యం కోసం దాఖలు చేసిన దరఖాస్తులు 90 రోజులలో పరిష్కరించాలి, పిల్లలు లేదా బంధువులు ట్రిబ్యునల్ ఆదేశాలను పాటించకపోతే, ట్రిబ్యునల్ జరిమానాలు విధించవచ్చు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు ఖర్చుల కోసం ప్రతినెల బత్యం మొత్తం లేదా ఏదైనా భాగానికి శిక్ష విధించవచ్చు లేదా ఒక నెల వరకు లేదా చెల్లింపు జరిగే వరకు జైలు శిక్ష విధించవచ్చు, గరిష్ట నిరాహార భత్యం నెలకు రూ.10000/- మించకూడదు, విచారణ పెండింగ్లో ఉన్న సమయంలో ట్రిబ్యునల్ అటువంటి పిల్లలు లేదా బంధువులను సీనియర్ సిటిజన్ యొక్క తాత్కాలిక నిర్వహణ కోసం నెల వారి భత్యం అందించాలి ఆదేశించవచ్చు, సీనియర్ సిటిజెన్ల సంరక్షణ మరియు రక్షణ బాధ్యత కలిగిన వ్యక్తులు సీనియర్ సిటిజనులను విడిచి పెడితే అటువంటి వ్యక్తులకు మూడు నెలలు జైలు శిక్ష లేదా ఐదువేల వరకు జరిమానా లేదా రెండు విధించబడతాయి. అర్హులు తగిన సమాచారం కొరకు, సూచనలకు మరియు న్యాయ సేవల కై ప్రతి ఆర్డీవో ఆఫీసు నందు సంప్రదించగలరు. కడప జిల్లాలో మూడు ట్రిబ్యునల్స్ కలవు అవి రెవెన్యూ డివిజనల్ అధికారి కడప, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజంపేట, రెవెన్యూ డివిజన్ అధికారి జమ్మలమడుగు. అప్పిలేట్ అధికారిగా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారు. గౌరవ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (లీగల్ సర్వీసెస్ టు సీనియర్ సిటిజన్స్) పథకం 2016, నల్సా (జాగృతి - అట్టడుగు స్థాయి సమాచారం మరియు పారదర్శకత చొరవ కోసం న్యాయం అవగాహన) పథకం 2025, లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం 1987, సెక్షన్ 7, 19, 125 నుండి 128, ఆర్టికల్ 21, 41, రాజ్యాంగ హామీలు, ప్రభుత్వ పథకాలు, ఉచిత న్యాయ సహాయము, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ వారు అందరికీ అందుబాటులో న్యాయానికై కృషి చేస్తుంది. ఉచిత న్యాయ సహాయానికై సంప్రదించండి ఉచిత సహాయక ఫోన్ నంబర్ 15100, సీనియర్ సిటిజన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 14567 మరియు.ఆన్లైన్ లో దరఖాస్తు కై సంప్రదించండి: %https://www.nalsa.gov.in/lsams%/. మొదలు అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎం హరిబాబు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం కడప, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్లు మనోహర్, రవితేజ మరియు అక్బర్ అలీ, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటేశ్వర్లు, పారా లీగల్ వాలంటరీ దశరథరామిరెడ్డి మరియు ప్రజలు పాల్గొన్నారు.

# పత్రికలు, చానళ్లు జర్నలిజం విలువలు కాపాడాలి

## "ది ప్రెస్ క్లబ్ సూర్యాపేట" నూతన కమిటీకి అభినందించిన- మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట భారత్ శక్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 18:



మీడియా రంగంలో నానాటికి సంభవిస్తున్న ఆధునిక నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని పత్రికలు, చానళ్లు జర్నలిజం విలువలు పెంపొందించాలనిసూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఆకాంక్షించారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన ది ప్రెస్ క్లబ్ సూర్యాపేట నూతన కమిటీ సభ్యులు మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. "ది ప్రెస్ క్లబ్ సూర్యాపేట" నూతన కమిటీకి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వచనాలు అందించిన సందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ ప్రెస్ క్లబ్ కు సహాయసహకారాలు అందిస్తానన్నారు. తమ రేటింగ్ ల కొరకు వాస్తవ సమాచారాన్ని అవాస్తవాలుగా వక్రీకరించవద్దని, నిజాలను నిష్పక్షపాతంగా మీడియాలో ప్రతిబింబించేలా వార్తలు రాయాలని, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తేవాలని చెప్పారు. మీడియా రంగంలో వస్తున్న నూతన వరవడి ప్రకారం జర్నలిస్టులు కూడా ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని సూచించారు.ది ప్రెస్ క్లబ్ సూర్యాపేట అధ్యక్షులు నాయిని శ్రీనివాసరావు ను సన్మానించారు. నూతన కమిటీ లో పదవులు పొందినవారు ఎల్లప్పుడూ తమకు అందించిన బాధ్యతలను చక్కగా నిర్వర్తించాలని, జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేయాలని అభిలాషించారు

# మంగళవారం శాబ్దిపూర్ గ్రామంలో ఐకెపి మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 18: కామారెడ్డి మండలం శాబ్దిపూర్ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం సందర్శించి కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. రైతులకు పారదర్శకంగా, నష్టాలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధానాన్ని కలెక్టర్ అభినందించారు.



రైతులు తెచ్చిన వడ్లను ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసి తూకం వేయడం జరుగుతోందని, ఈ విధానం వల్ల ధాన్యంలో ఉన్న ధూళి, ఇతర అశుద్ధ పదార్థాలు తొలగిపోయి రైతులకు తూకం నష్టాలు గణనీయంగా తగ్గుతున్నాయని కలెక్టర్ తెలిపారు.

ఇప్పటి వరకు 76 మంది రైతుల నుండి మొత్తం 3,142 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. సేకరించిన ధాన్యాన్ని 13 లారీల ద్వారా రైస్ మిల్లులకు పంపినట్లు మండల అధికారులు పేర్కొన్నారు. అందులో 9 ట్రక్ షీట్‌ల ఎంట్రీలు ట్యాబ్ లో పూర్తయ్యాయని మిగిలిన 4 ట్రక్ షీట్ లకు సంబంధించిన ధాన్య రుసుములు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేయడం వల్ల రైతులకు ప్రతీ క్వింటాలు పై 1 కిలో 500 గ్రాముల వరకు ఆదా అవుతుందని రైతులు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఈ విధానం అత్యంత ప్రయోజనకరమని పేర్కొని, ప్రతి రైతు తప్పనిసరిగా చిన్ని పోయడం (ప్యాడి క్లీనర్ వినియోగం) చేయాలని సూచించారు.

ఇలాంటి పారదర్శకమైన, విశ్వసనీయమైన విధానంతో పనిచేస్తున్న శాబ్ది పూర్ ప్యాడి కొనుగోలు కేంద్రాన్ని ఇతర కేంద్రాలు ఆదర్శంగా తీసుకోవాలి అని కలెక్టర్ సూచించారు.

పాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసేందుకు రైతులు మరింత ముందుకు రావాలని కోరారు.

ఐకేపీ కేంద్రాల్లో ఆధునిక పాడి క్లీనర్లతో వరి సేకరణ ం రైతులకు లాభాలు, నాణ్యతకు హామీ,

రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో వరి సేకరణ ప్రక్రియ కీలక భూమిక పోషిస్తోంది. ఈ క్రమంలో ఐకెపి కేంద్రాలు పంట సేకరణలో పారదర్శకత, నాణ్యత, రైతు లాభానికి ప్రాముఖ్యతనిస్తూ ఆధునిక సౌకర్యాలను అందిస్తున్నాయి.

జిల్లా వ్యాప్తంగా 196 ఐకెపి కేంద్రాల్లో పాడి క్లీనర్ల సహాయంతో వరి ధాన్యాన్ని శుభ్రపరచి తూకం వేసి మిల్లర్లకు పంపించే ప్రక్రియ మరింత వేగవంతం అయింది.

పాడి క్లీనర్ల వినియోగంతో నాణ్యమైన ధాన్యం

పాడి క్లీనర్ల ద్వారా వరిని తూర్పారబట్టడం వల్ల తరుగు తగ్గింపు కల్తీ పదార్థాల తొలగింపు, తూకం నష్టాల నివారణ ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రమైన ధాన్యం అందుబాటు వంటి ప్రయోజనాలు లభిస్తున్నాయి.

ఈ విధానంతో రైతులకు నష్టాలు తగ్గడంతో పాటు ధాన్యం నాణ్యత కూడా పెరుగుతోంది. ప్రతి సంచికి 40.700 కిలోల ఖచ్చితమైన తూకం, ప్రతి ధాన్య సంచిని 40.700 కిలోల స్థిర తూకం ప్రకారం మిల్లర్లకు పంపిస్తున్నారు. ఈ విధంగా తూకం లోపాలు లేకుండా పూర్తిగా పారదర్శకంగా సేకరణ నిర్వహిస్తుండడం రైతుల్లో నమ్మకాన్ని పెంచుతోంది.

ప్రభుత్వ మద్దతు ధర %-%క్వింటాలుకు ?2,389

ప్రస్తుత సీజన్ కు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర (ఎమ్ ఎస్ పి) క్వింటాలుకు ?2,389. ఈ ధరను కచ్చితంగా రైతులకు చేరేలా ఐకెపి కేంద్రాలు పనిచేస్తున్నాయి. శుభ్రపరిచిన ధాన్యాన్ని నాణ్యత పరీక్షల అనంతరం ఎమ్ ఎస్ పి ప్రకారం కొనుగోలు చేస్తున్నాయి.

రైతుల ఖాతాల్లోనే నేరుగా చెల్లింపు

ఐకెపి కేంద్రాల్లో తూకం పూర్తి అయిన వెంటనే ధృవీకరించిన పరిమాణం ప్రకారం

రైతుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాల్లో నేరుగా చెల్లింపులు జమ అవుతున్నాయి.

ఇప్పటి వరకు సేకరణ ప్రక్రియలో పాల్గొన్న రైతుల ఖాతాలలో ఎమ్ ఎస్ పి ప్రకారం నిధులు జమ కావడం రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తోంది.

పాడి క్లీనర్లలి వినియోగంతో ఐకెపి కేంద్రాల్లో వరి సేకరణ మరింత సమర్థవంతం అవుతోంది. నష్టాలు తగ్గి, నాణ్యత పెరుగుతూ, ఎమ్ ఎస్ పి ప్రకారం చెల్లింపులు సమయానికి రైతుల ఖాతాలలో జమ అవుతుండటం ప్రభుత్వ లక్ష్యం అయిన రైతు సంక్షేమానికి బాటలు వేస్తోంది.

ఆధునిక టెక్నాలజీ వినియోగం ద్వారా రైతులకు మరింత సాయం అందించే దిశగా ఈ చర్యలు శ్లాఘనీయంగా మారాయి.

ఈ కార్యక్రమంలో డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, ఐకెపి సురేందర్, డిఎమ్ శ్రీకాంత్, తహసిల్దార్, జనార్ధన్, ఎంపిడిఓ, పంచాయితి సెక్రటరి, జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# 46 వ సారి రక్తదానం చేసిన సామల సంతోష్ రెడ్డి, రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం :

## ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 18: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కెబిసి రక్తనిధి కేంద్రంలో సదాశివనగర్ మండలం మండలం ధర్మారావుపేట్ గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సామల సంతోష్ రెడ్డి వారి కుమారుడు సామల కియాన్ రెడ్డి జన్మదినం సందర్భంగా 46 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ, రక్తదాత సామల సంతోష్ రెడ్డి గతంలో ఎన్నో సందర్భాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న గర్భిణీ స్త్రీల కోసం, వివిధ ఆపరేషన్ల నిమిత్తమై, డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారికోసం సకాలంలో రక్తాన్ని అందజేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని, రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడానికి యువత రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహం అధ్యక్షుడు జమీల్ హైమద్, నిర్వాహకులు జీవన్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

# మత్తు పానియాలకు దూరంగా ఉండాలి విద్యార్థులే దేశానికి వెన్నుముక నేటిబాలలే రేపటి పౌరులు : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 18: జిల్లా కేంద్రంలోని కళాభారతి స్టేడియంలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి విద్యార్థులతో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేశారు.




ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "విద్యార్థులే దేశానికి వెన్నుముక నేటి బాలలే రేపటి పౌరులు" అని పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధికి పునాది, ప్రతి విద్యార్థి మత్తు పానియాలు, మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.మాదకద్రవ్యాల ప్రభావం వ్యక్తిగత జీవితంపై తీవ్రమైన దుష్ప్రభావాలు చూపుతుందని, కుటుంబం, సమాజాన్ని కూడా దెబ్బతీస్తుందని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఎల్ సిసి నాగ రాణి, ఎ ఎస్పీ చైతన్య రెడ్డి, డిడబ్ల్యూఓ ప్రమీల, సంబంధిత జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, వివిధ విద్యాసంస్థల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డ్రగ్స్ మూలాలు పెకిలించివేయాలి

## నిరంతరం విస్తృత తనిఖీలు చేపట్టాలి:జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, నవంబర్ 18(భారతశక్తి ప్రతినిధి):




యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల మూలాలను పెకిలించివేయాలని, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, శిశు సంక్షేమ, విద్య తదితర శాఖల అధికారులతో జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాతుతూ మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో విస్తృత తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు రాసిన చీటీ లేకుండా మత్తు మందులను, ఇంజక్షన్లను మెడికల్ షాపుల్లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మెడికల్ దుకాణాలలో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో స్నేహిత కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విస్తృత అవగాహన కొనసాగించాలని అన్నారు. అవగాహన కార్యక్రమాల్లో పోలీసులను భాగస్వాములను చేయాలని తెలిపారు. పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ మత్తు పదార్థాల నిర్మూలనకు నిత్యం గస్తీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళ్ళు, ఆర్టీసీ కార్గో, ప్రైవేట్ పార్సిల్ సంస్థలతోపాటు ఆన్లైన్ సంస్థలకు సంబంధించి గోదాములను తనిఖీ చేస్తున్నట్లు వివరించారు. డ్రగ్ డిడక్షన్ కిట్లు, పోలీస్ డాగ్ సేవలను వినియోగిస్తున్నామని అన్నారు. నాఖాబంధి చేపట్టి విస్తృత తనిఖీలు చేస్తున్నామని వెల్లడించారు. మాదక ద్రవ్యాలు వినియోగం, సరఫరా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పోలీస్, ఎక్సైజ్, విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమం, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శాబ్దీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 18: జిల్లా కేంద్రంలోని శాబ్దీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతిని పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం సందర్శించారు.

ఈ సందర్భంగా లబ్ధిదారుడు చింతల సుమలత శ్రీనివాస్ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి, లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడారు.కలెక్టర్ ఇంటి నిర్మాణ పనుల ప్రగతి గురించి అడిగి తెలుసుకుంటూ పనులు ఎలా కొనసాగుతున్నాయి,బ్యాంక్ నుండి ఎంత రుణం పొందారు, ఇప్పటి వరకు ఎంత వ్యయం చేశారు, ఇసుక సరఫరా పరిస్థితి,నిర్మాణానికి అవసరమైన ఇతర సౌకర్యాల లభ్యత వంటి విషయాలను తెలుసుకున్నారు.త్వరితగతిన పని పూర్తి చేసి, అర్హులైన ప్రతి కుటుంబం తమ స్వగృహంలో అడుగుపెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.లబ్ధిదారు సుమలత మాట్లాడుతూ, 2 లక్షలు రుణం తీసుకోవడం జరిగిందనీ, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, స్లాబ్ వేయడం జరిగిందనీ, పనులు కొనసాగుతున్నాయని అన్నారు.అదేవిధంగా సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఉద్దేశించి మరిన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.మేస్త్రీలతో సమావేశాలు నిర్వహించారు,ప్రస్తుతం ఉన్న నిర్మాణ టార్గెట్ ఎంత, మంజూరు చేసిన ఇళ్ల సంఖ్య ఎంత,క్యాన్సల్ చేసిన ఇళ్ల వివరాలు, కారణాలు, మార్క్ వుట్ చేసిన ఇళ్ల సంఖ్య, మార్క్ వుట్ అయిన వాటిలో ఇంకా నిర్మాణం ప్రారంభం కానివి ఎన్ని అనే అంశాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి అర్హత గల కుటుంబం ప్రయోజనం పొందేలా పారదర్శకంగా, వేగవంతంగా పనులు కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.ఇసుక ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు.కలెక్టర్ వెంట పిడి హౌసింగ్ విజయ్ పాల్ రెడ్డి, ఎంపిడిఓ,ఎంపీఓ, పంచాయితి సెక్రటరి, తదితరులు ఉన్నారు.

# "డిజిటల్ అరెస్ట్ అంటే ఎవరు నమ్మొద్దు - నిర్మల్ పోలీసుల హెచ్చరిక -"డిజిటల్ అరెస్ట్ కి చట్టంలో చోటు లేదు

## సైబర్ మోసగాళ్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 18 ( భారత శక్తి): డిజిటల్ అరెస్ట్ అని ఎవరైనా మిమ్మల్ని బెదిరిస్తున్నారా? అయితే జాగ్రత్త!డిజిటల్ అరెస్ట్ అనేది మన భారతీయ చట్టాలలో లేదు.ఇటీవలి కాలంలో చాలా మంది సైబర్ మోసగాళ్లు పోలీసు/ఇతర అధికారుల పేర్లు చెప్పి భయపెట్టి డబ్బులు వసూలు చేసే ఘటనలు పెరుగుతున్నాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలకు తెలియజేస్తూ చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనే వ్యవస్థ లేదు.వీడియో కాల్, వాట్సప్, లేదా ఫోన్ ద్వారా ఎవరైనా లి"మీరు కేసులో ఉన్నారు", "మీరు అరెస్టులో ఉన్నారు"లి అని బెదిరిస్తే ప్రజలు అస్సలు నమ్మవద్దు.ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత, బ్యాంక్, ఓ.టి.పి, యు.పి.ఐ, ఆధార్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దు.ఎవరైనా డబ్బులు అడిగినా వెంటనే కాల్‌ను కట్ చేయండి.ఇటువంటి మోసాల నుండి రక్షణ కోసం, వెంటనే లిసైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930లి కు కాల్ చేయండి లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయండి అని జిల్లా ఎస్పీ తెలియ జేశారు.



## ధాన్యం కొనుగోలు వివరాలను సకాలంలో ట్యాబ్ లో నమోదు చేయాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, భారత శక్తి జిల్లా ప్రతినిధి,నవంబర్ 18:

ధాన్యం కొనుగోలు వివరాలను వెంట వెంటనే ట్యాబులో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించే ఐ కే పి,పి ఏ సి ఎస్, మెప్మా, ఎఫ్ పి ఓ లకు చెందిన అధికారులు, సిబ్బంది తో ఆయన సమావేశం నిర్వహించారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించిన వెంటనే బిల్లులను పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కార్యాలయం లో సమర్పిస్తే వేగవంతంగా రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశమునకు

జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఎం రాము, డి సి ఓ ప్రవీణ్ కుమార్,వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు హాజరైనారు.

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ మంగళవారం పలు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ.



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 18 (భారత శక్తి): లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు తీరును పరిశీలించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గల వసతులను చూశారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేస్తూ, సంబంధిత రిజిస్టర్లు అన్నింటినీ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

మన్మద్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, అధికారులకు పలు కూలీలకు సూచనలు చేశారు.

అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను, రిజిస్టర్లను తనిఖీ చేశారు. అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి, ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలి:

## వరంగల్ పార్లమెంటు, దిశా కమిటీ చైర్మన్ డా. కడియం కావ్య




భూపాలపల్లి (భారత శక్తి అక్టోబర్18): మంగళవారం

ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దిశా కమిటీ కమిటీ సమావేశం డా కడియం కావ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ దిశా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. జిల్లా విద్యా హబ్ గా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వైద్య సేవలపై సమీక్షించిన చైర్మన్ 45 శాతం ఆపరేషన్లు, 55 శాతం సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. కు.ని. ఆపరేషన్లు అవగహన కల్పించాలని సూచించారు. ప్రసూతి వైద్యులు నియామకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్సీడీ, డయాబెటిస్, హైపర్ టెన్షన్, కాన్సర్ స్క్రీనింగ్ పకడ్బందీగా జరగాలని స్పష్టం చేశారు. గుర్తించిన వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మలేరియా సోకకుండా ముందస్తు పరీక్షలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో ఉన్నందుకు వైద్య సేవలను అభినందించారు. డయాలసిస్ సేవలు జిల్లా ప్రధాన ఆసుపత్రిలో అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇచ్చిన నిధులను సద్వినియోగం చేయాలని, జాప్యం వల్ల నిధులు వాపసు వెళ్లే అవకాశం ఉందని, 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు స్థల సమస్య ఉందని తెలుపగా ఎందుకు జాప్యం జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం బాగా అభివృద్ధి కావాలని పథకాలు ఇస్తున్నామని పర్యవేక్షణ లోపం వల్ల జాప్యం జరుగుతోందని అన్నారు. చిన్నారులు అరిజం ఆరోగ్య ఆర్టిజం సమస్యల పరీక్షలు నిర్వహించేలా అంగన్ వాడి సిబ్బందికి అవగహన కల్పించాలని సూచించారు.

జిల్లాలో 431 పాఠశాలలున్నాయని, 14208 విద్యార్థులున్నారని తెలిపారు. పిఎం శ్రీ 8 పాఠశాలలు ఉన్నాయని, నూతనంగా ఒక పాఠశాలకు ప్రతి పాదనలు పంపినట్లు తెలిపారు. నోట్స్ లో పిఎం శ్రీ వివరాలు పెట్టాలని తెలిపారు. 12 భవిత కేంద్రాల్లో 60 మంది విద్యార్థులు ఉన్నారని డీఈఓ చెప్పిన సమాచారం మేరకు ఎలాంటి సేవలు అందిస్తున్నారని ఎంపీ అడిగిన ప్రశ్నలకు డీఈఓ సమగ్ర సమాచారం చెప్పడంలో డీఈఓ కన్ ఫ్యూజ్ అవుతున్నారు, ఈ సారి సమగ్ర సమాచారంతో రావాలని, సమగ్ర సమాచారం ఇవ్వడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. కెజిబివి పాఠశాలల్లో స్వీయ రక్షణ, యోగా, ఆరోగ్య పరీక్షలు, రక్త హీనత ఉన్నవాళ్లను గుర్తించి వైద్య సేవలు అందించడంతో పాటు ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. మధ్యాహ్న భోజనం మెనూ పాటిస్తున్నారా, ఆకస్మిక తనిఖీలు చేయాలని తెలిపారు. మైనింగ్ ఇక్కడ జరుగుతుంది, సీఎస్ ఆర్ నిధులు ఇతర ప్రాంతాలకు ఇస్తున్నారు, ఎందుకు అలా జరుగుతుంది, మీకు ఎలాంటి పవర్స్ ఉండవా అంటూ మైనింగ్ అధికారిని. ప్రశ్నించారు. సింగరేణి, జెన్ కో సీఎస్ఆర్ నిధులు ఇవ్వకపోతే ఇలా? ఇది సులభంగా వదిలే విషయం కాదని, పిర్యాదు చేస్తే ఎలా వుంటదో చెప్పండి అని అన్నారు. సింగరేణి అధికారులు సమావేశానికి ఎందుకు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. ఎంపీ రైల్వే లైన్ ఏర్పాటు కు ప్రతిపాదనలు పంపామని, బొగ్గు రవాణా వల్ల రహదారులు పాడవుతున్నాయని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టామని తెలిపారు.

సిఎండి కి బదులు. మీకు కూడా తెలిసి ఉండాలి కదా అంటూ సింగరేణి జియంపై ఆగ్రహం వ్యక్తం చేసారు.

శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ సింగరేణి సిఎస్ఆర్ నిధులు ప్రాథమిక పనులకు ఇవ్వడం లేదని కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం ఇవ్వాలని స్పష్టం చేశారు. చట్టం 10 కిమీ పరిధిలో ప్రాధాన్యత ఇవ్వాలని, తదుపరి 20 కిమి ఇవ్వాలని ఉందని విద్యా, వైద్య, అభివృద్ధికి ఇవ్వడం లేదని, ఇంట్లో ఆస్థిలా లెక్కపెడుతున్నారని ప్రజలు వ్యాధులతో ఇబ్బంది పడుతున్నా ఖర్చు పెట్టె పరిస్థితి ఎందుకు లేదని ఆగ్రహ వ్యక్తం చేశారు. మా నిధులు మాకు ఇస్తలేరని ఇక్కడ కాకుండా వేరే ప్రాంతాలకు ఎందుకు ఖర్చు చేస్తున్నారని ప్రశ్నించారు. పనులు చేసిన వాళ్లు మా ఇంటికి వస్తున్నారని, ఆన్లైన్ చేయాలని, రాజుల సొమ్ము రాళ్ళ పాలని ఎందుకు ఎక్సెస్ ఇచ్చారని, పనులు అయిపోయాయి ప్రారంభం కాని పనుల వివరాలు తనకు తెలియచేయాలని పీఆర్ ఈఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల అవసరాలకు నిధులు ఇస్తున్నాయని ఎందుకు, కాంట్రాక్టర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు మధ్యలో విద్యుత్తు పోల్స్ ఉన్నాయని ప్రజలు ప్రమాదాలతో మరణిస్తున్నారని ఈ సమస్య ఉన్నదా లేదా అంటూ పీఆర్ ఇంజినీర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎంఎఫ్టీ పక్కదారి పట్టించొద్దు, పక్క దారి పడితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కెజిబివిల్లో చాలా సమస్యలు ఉన్నాయని, డీఈఓ గా ఏవైనా సమస్యలు నా దృష్టికి తెచ్చారా, పేపరు పెడితే సరిపోదని నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అర్బన్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించాలని స్పష్టం చేశారు. పొలాల్లో ఇసుక మేటలు తీసేందుకు అనుమతులు ఇవ్వాలని, తీస్తే రైతులు పంటలు పండించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన అంశాలపై సమగ్ర నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగాలని తెలిపారు.

అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, గ్రంథాల య సంస్థ చైర్మన్ రాజబాబు,డిఆర్డీఓ బాలకృష్ణ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, కెటిపిపి సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొగమంచు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా వాహనదారులకు ముఖ్య సూచనలు చేస్తున్న నిర్మల్ పోలీస్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 18 ( భారత శక్తి) శీతాకాలంలో రహదారులపై వాహనదారులు తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలు %-% జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా శీతాకాలం తీవ్రత, ఉదయం మరియు రాత్రి వేళల్లో పొగమంచు పేరుకు పోవడం వల్ల రహదారులపై ముందు ఉన్న వాహనాలు కనిపించకపోవడం వలన ప్రమాదలు జరిగే ప్రమాదం ఉంది. ఈ సమయంలో ప్రమాదాలు జరగకుండా అన్ని వాహనదారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ సూచించారు.

ద్విచక్ర వాహనదారులు %-% తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

1. స్పష్టమైన గాజు ఉన్న హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.
2. హై-బీమ్ వాడకండి, లో-బీమ్ లైట్లు మాత్రమే ఉపయోగించాలి.
3. వేగం తగ్గించి ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలి.
4. రిఫ్లెక్టివ్ జాకెట్లు, స్టిక్కర్లు వాడుకోవాలి.
5. సడన్ బ్రేకులు వేయకుండా జాగ్రత్త పడాలి ు రోడ్డు తడిగా ఉంటే స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది.
6. టర్నింగ్ అయ్యే ముందు ఇండికేటర్ ఇవ్వాలి.
7. రాత్రి/తెల్లవారుజామున ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, ఈ సమయాల్లో పొగమంచు తీవ్రత ఎక్కువ.
8. గ్లౌవ్స్ తప్పనిసరిగా ధరించాలి చేతులు చల్లబడితే వాహన నియంత్రణ తగ్గుతుంది.

ఫోర్ వీలర్ డ్రైవర్లు %-% జాగ్రత్తలు:

1. ఫాగ్ ల్యాంప్స్ లేదా లో-బీమ్ లైట్లు మాత్రమే వాడాలి.
2. వేగం తగ్గించి నెమ్మదిగా, జాగ్రత్తగా నడపాలి.
3. ముందున్న వాహనానికి సాధారణ దూరం కంటే 3%-%4 రెట్లు ఎక్కువ దూరం ఉంచాలి.
4. డిఫాగర్ ఉపయోగించాలి / విండోలను కొద్దిగా ఓపెన్ చేసి ఫాగింగ్ నివారించాలి.
5. హాజర్డ్ లైట్లు విజిబిలిటీ తక్కువగా ఉన్నప్పుడు వాడాలి.
6. పొగమంచు లేదా కర్వ్ ప్రాంతాల్లో ఓవర్‌టేక్ చేయవద్దు.
7. లైన్ మార్కింగ్‌లు, రోడ్ రిఫ్లెక్టర్లను గమనిస్తూ నడపాలి.
8. వైపర్స్, లైట్లు, బ్రేకులు సరిగా పనిచేస్తున్నాయో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలి.
9. సడన్ బ్రేకులు లేదా మలుపులు వద్ద వేగాన్ని నివారించాలి.

నిద్రలేమి ) ప్రమాదకరం

1. నిద్రపోకుండా వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మద్యం సేవించి డ్రైవింగ్ చేసినంత ప్రమాదకరం.
2. రాత్రిపూట దీర్ఘదూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు ప్రతి 2 గంటలకు 10 నిమిషాలు తప్పనిసరిగా విరామం తీసుకోవాలి.
3. తీవ్రమైన అలసట, కళ్లెదురుగా మసకగా కనిపించడం, తరచుగా ఆవులింతలు %-% ఇవి నిద్రలేమికి సంకేతాలు. ఈ పరిస్థితుల్లో వెంటనే వాహనాన్ని ఆపి విశ్రాంతి తీసుకోవాలి

సాధారణ సూచనలు:

-ముందుగానే ప్రయాణం ప్రారంభించండిబీ తొందరపడొద్దు.



-వాడ్షైట్లు శుభ్రంగా ఉంచండి.

-రోడ్డు సూచనలు, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించండి.

-విజిబిలిటీ చాలా తక్కువగా ఉంటే, సురక్షిత ప్రదేశంలో ఆగి వేచి ఉండండి.

-ప్రజల భద్రతే మా లక్ష్యం.

శీతాకాలంలో రోడ్లపై వాహనదారులు జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ధర స్థిరత్వం కేంద్ర బ్యాంకు బాధ్యత

## గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆతిథ్య ఉపన్యాసంలో ఆర్బీఐ పూర్వ గవర్నర్ డాక్టర్ దువ్వూరి

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 18:

ధర స్థిరత్వం ప్రధానంగా కేంద్ర బ్యాంకుల బాధ్యత (మనదేశంలో ఆర్బీఐ) అని ప్రముఖ ఆర్థికవేత్త, రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ డాక్టర్ దువ్వూరి సుబ్బారావు స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాదులో ఆయన 'కేంద్ర బ్యాంకుల ఆర్థిక విధి', 'సమస్యలను పరిష్కరించడం: కేంద్ర బ్యాంకింగ్ భవిష్యత్తు' అనే రెండు అంశాలపై మంగళవారం ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ధర స్థిరత్వం కేంద్ర బ్యాంకు బాధ్యత అయినప్పటికీ, సరఫరాలో లోపాలు తలెత్తినప్పుడు పన్ను సర్దుబాట్లు లేదా సబ్సిడీలు వంటి ప్రభుత్వ ఆర్థిక జోక్యం అవసరమన్నారు. ఎన్నికైన ప్రభుత్వాలు స్వల్పకాలిక లక్ష్యాలతో, తిరిగి ప్రజామోదం పొందే లక్ష్యంతో పనిచేస్తాయి కాబట్టి, స్వతంత్ర కేంద్ర బ్యాంకు అవసరమని ఆయన స్పష్టీకరించారు. ధర స్థిరత్వం, వృద్ధి, ఉపాధికి మద్దతు ఇవ్వడం, ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడం అనేవి ఆర్బీఐ ప్రధాన లక్ష్యాలని డాక్టర్ దువ్వూరి చెప్పారు. ధర స్థిరత్వాన్ని తక్కువ, స్థిరమైన ద్రవ్యోల్బణంగా నిర్వచించడం ద్వారా, ద్రవ్య విధానం, రెపో రేటు ద్రవ్యోల్బణం, వినియోగం, పెట్టుబడి, మొత్తం ఆర్థిక కార్యకలాపాలను ఎలా ప్రభావితం చేస్తాయో ఆయన వివరించారు. ద్రవ్యోల్బణం పేదలపై అతి పెద్ద పన్ను'గా డాక్టర్ సుబ్బారావు అభివర్ణిస్తూ, డబ్బుల (కరెన్సీ)పై విశ్వాసాన్ని కొనసాగించడం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ దువ్వూరి వివరించారు. అధిక ద్రవ్యోల్బణం, ప్రతి ద్రవ్యోల్బణం.. రెండూ ఆర్థిక పనితీరును తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొంటూ, వడ్డీ రేట్లు, ఓపెన్ మార్కెట్ కార్యకలాపాల ద్వారా ఆర్బీఐ ద్రవ్యతను ఎలా నిర్వహిస్తుందో విశదీకరించారు. ద్రవ్యోల్బణ అంచనాలు స్వీయ-సంతృప్తిగా మారగలవు కాబట్టి, కేంద్ర బ్యాంకులు వాటిని చాలా జాగ్రత్తగానిర్వహించాలన్నారు.

ఆర్బీఐ కీలక విధులను డాక్టర్ సుబ్బారావు ఏకరువు పెట్టారు.



కరెన్సీని ముద్రించి-పంపిణీ చేయడం, ద్రవ విధానాన్ని రూపొందించడం, (విదేశీ) మారకపు రేట్లను నిర్వహించడం, ఆర్థిక సంస్థలు, మార్కెట్లను నియంత్రించడం, చెల్లింపు-పరిష్కార వ్యవస్థలను పర్యవేక్షించడం, ప్రభుత్వాలు, బ్యాంకులకు బ్యాంకర్ గా పనిచేయడం, ఆర్థిక అభివృద్ధి ప్రోత్సహించడం, ఆర్థికాభివృద్ధి అందరి దరికి చేర్చడమని ఆయన తెలియజేశారు. 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని గుర్తుచేసుకుంటూ, డాక్టర్ రావు ఆర్బీఐ గవర్నర్ గా తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అల్లకల్లోల సమయాలలో విశ్వసనీయత, ప్రశాంతమైన నాయకత్వం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆర్థిక వ్యవస్థ యొక్క పరస్పర అనుసంధాన స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని, బ్యాంకింగ్, బ్యాంకింగేతర సంస్థలను నియంత్రించడం ద్వారా ఆర్బీఐ రూపాయి క్రమబద్ధమైన కదలికను ఎలా నిర్ధారిస్తుందో, ఆర్థిక స్థిరత్వాన్ని ఎలా నిర్వహిస్తుందో డాక్టర్ దువ్వూరి విశదీకరించారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలిస్తూ, విస్తృతంగా పుస్తకాధ్యయనం చేయమని వారిని ప్రోత్సహించారు. తొలుత, జీఎస్ బీ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, పీజీ విభాగాధిపతి ప్రొఫెసర్ రనజీ అతిథిని స్వాగతించి, సత్కరించారు. ప్రొఫెసర్ అజయ్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. విద్యార్థులు ఎస్.శాండిల్య అతిథిని పరిచయం చేయగా, ఆర్.ఎస్.మీనాక్షి, జి.అన్సికలు వందన సమర్పణ చేశారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గానికి రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం



కరీంనగర్, నవంబర్, 18(భారతశక్తి ప్రతినిధి):

జర్నలిస్టులు సమాజ నిర్దేశకులనిరెడ్డి సంఘాల నాయకులు అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు వారధిలా పనిచేస్తున్నారని కొనియాడారు.మంగళవారం స్థానిక వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కరీంనగర్ జిల్లా శాఖ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గాన్ని వారు అభినందించి, శాలువలతో సత్కరించారు. డబ్ల్యూజెఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి సత్యనారాయణ పాల్గొనగా,ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో డబ్ల్యూజెఐ నూతన అధ్యక్షుడు దారం జగన్నాథరెడ్డి, ఉపాధ్యక్షుడు మొగురం రమేష్,కోశాధికారి చిట్టిమళ్ళ మహేందర్, సంయుక్త కార్యదర్శి గంగిపల్లి రమేష్, కార్యవర్గ సభ్యులు ఏనుగు శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ తదితరులను శాలువాలతో సన్మానించారు.

డబ్ల్యూజెఐ నూతన కార్యవర్గం జర్నలిస్టుల ఐక్యత,హక్కుల సాధన కోసం కృషి చేస్తుందనే ఆశాభవాన్ని రెడ్డి నాయకులు వ్యక్తం చేశారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పత్రికా రంగంలో సేవలు, యూనియన్ కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు పరస్పరం చర్చించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు కాసర్ల మధుకర్ రెడ్డి, భూంపెల్లి రాఘవ రెడ్డి, రేకులపెల్లి రవీందర్ రెడ్డి, బేతి మహేందర్ రెడ్డి, జున్నుతుల రాజిరెడ్డి, వాడే వెంకట్ రెడ్డి, చెన్నాడి రాజేశ్వర్ రెడ్డి, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి, న్యాలకొండ ప్రసన్నకుమార్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, దత్తాత్రేయ రెడ్డి,ఏడవెల్లి శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కొండపైన దుకాణాలకు తక్షణమే నూతన టెండర్లు నిర్వహించాలి: బిఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి డిమాండ్



నవంబర్18, భారతశక్తి (యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి):తెలంగాణ తిరుపతిగా పేరు గాంచిన యాదగిరిగుట్ట దేవస్థానం కొండపైన దుకాణాలకు తక్షణమే నూతనంగా టెండర్లు నిర్వహించాలని ప్రస్తుతం ఉన్న దుకాణాలను రద్దుచేసి వాటికి నూతన టెండర్లను నిర్వహిస్తే అనేకమంది నిర్వాసితులకు, నిరుద్యోగులకు జీవనోపాధి దొరుకుతుందని బిఆర్ఎస్ యాదగిరిగుట్ట పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. మంగళవారం ఆయన యాదగిరిగుట్టలో విలేకరులతో మాట్లాడుతూ కొండపైన వ్యాపారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఏ ఆలయంలో లేని విధంగా 40 రూపాయలకు అమ్మవలసిన కొబ్బరికాయను 100 రూపాయలకు అమ్మడం దారుణమని అన్నారు. దేవస్థానం అధికారులు కొబ్బరికాయను 40 రూపాయలకే అమ్మాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ అవి ఏవి పట్టించుకోకుండా కొండపైన వ్యాపారులు 100 రూపాయలకు కొబ్బరికాయని అమ్మడం సరి అయినది కాదని అన్నారు. తక్షణమే దీనిపై దేవస్థానం ఈవో ఆయా షాపుల నిర్వాహకులపై, దుకాణదారులపై తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. కొండపైన ప్రస్తుతం ఉన్న దుకాణాలను రద్దుచేసి నూతన టెండర్లను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రతిసారి ప్రస్తుతం ఉన్న వ్యాపారులకే దుకాణాలను నామ మాత్రపు అద్దెను పెంచి కొనసాగించడం సరైన విధానం కాదని అన్నారు. దీని వల్ల అనేక మంది నిరుద్యోగులకు ఉపాధి లభించడం లేదని అన్నారు. ప్రస్తుతం ఉన్న వ్యాపారులు గత కొన్ని సంవత్సరాలుగా ఇష్టారాజ్యంగా తమ దుకాణాలను నామమాత్రపు అద్దెతో సంవత్సరాల తరబడి కొనసాగించుకుంటున్నారని విమర్శించారు. కొండపైన ఒక్కో వ్యాపారికి మూడు నాలుగు దుకాణాలు ఉన్నాయని అన్నారు. నిరుద్యోగులకు అవకాశం లేకుండా కొంతమంది వ్యాపారులు మాత్రమే పెద్ద ఎత్తున డబ్బులు సంపాదించుకుంటూ లక్షలు కోట్లు పోగేసుకుంటున్నారని విమర్శించారు. కొండపైన ఇకనైనా తక్షణమే దుకాణాలకు నూతన టెండర్లు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శులు ఆరే శ్రీధర్ గౌడ్, దేవపూజ అశోక్, సీనియర్ నాయకులు పేరబోయిన సత్యనారాయణ, దండెబోయిన వీరేష్ యాదవ్, బబ్బురి వెంకటేష్ గౌడ్, కంసాని స్వామి, వాసం రమేష్, గాదపాక క్రాంతి, బుడుగే సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుట్ట పిహెచ్సీని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## - పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచన



నవంబర్ 18, భారతశక్తి (యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి):చికిత్స కోసం వచ్చే పేదలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. మంగళవారం రోజు యాదగిరిగుట్టలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసి ఎంత మంది సిబ్బంది విధులకు హాజరయ్యారని పరిశీలించారు. డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది ప్రతిరోజూ వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. సమయపాలన పాటించి చికిత్స కోసం వచ్చే పేషెంట్లకు సమయానికి వైద్యం అందించాలన్నారు. ఓపి రిజిస్టర్ ని చెక్ చేసి ప్రతి రోజూ ఆసుపత్రికి ఎంత మంది రోగులు వస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మందుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లతో కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సరిగ్గా వైద్యం చేస్తున్నారా అని ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పాతగుట్ట రోడ్డు బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి: బిఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి



నవంబర్ 18, భారత శక్తి (యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి):పాతగుట్ట రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న బాధితులను ప్రభుత్వం తక్షణమే తగిన విధంగా ఆదుకోవాలని లేకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని ఆ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి హెచ్చరించారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన పాతగుట్ట రోడ్డు బాధితులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాతగుట్ట రోడ్డు విస్తరణకు గానూ రోడ్డుకు ఇరువైపులా 20 ఫీట్ల చొప్పున 40 ఫీట్ల మేరకు విస్తరణ చేయాలని ప్రతిపాదన చేశారని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డుకు ఇరువైపులా 25 ఫీట్ల చొప్పున మొత్తం 50 ఫీట్ల మేరకు విస్తరణ చేయాలని నిర్ణయించడంతో అనేక షాపులు, ఇండ్లు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే రోడ్డు విస్తరణలో భాగంగా దుకాణాలు, ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం తగిన విధంగా ఆదుకోవాలని సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఇల్లు కోల్పోయిన వారికి ఇండ్లు, స్థలాలు కోల్పోయిన వారికి స్థలాలు, దుకాణాలు కోల్పోయిన వారికి దుకాణాలు ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదే రకంగా పాతగుట్ట రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోయిన వారికి ఇండ్లు, దుకాణాలు కోల్పోయిన వారికి దుకాణాలు, స్థలాలు కోల్పోయిన వారికి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులకు నష్టపరిహారంతో పాటు వీటన్నింటిని ప్రభుత్వం తక్షణమే ఇవ్వాలని, లేకపోతే పాతగుట్ట రోడ్డు బాధితుల తరపున తాము పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని తెలిపారు. పాతగుట్ట రోడ్డు బాధితులకు న్యాయం జరిగే వరకూ తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. పాతగుట్ట రోడ్డు బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 20వ తేదీన పాతగుట్ట చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాతగుట్ట రోడ్డు బాధితులతో కలిసి పెద్ద ఎత్తున రాస్తారోకో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ఈ ధర్నా రాస్తారోకోకు పాతగుట్ట బాధితులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు పాతగుట్ట రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు స్థలాలు దుకాణాలు కోల్పోతున్న బాధితులు కూడా పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శులు ఆరే శ్రీధర్ గౌడ్, దేవపూజ అశోక్, సీనియర్ నాయకులు పేరబోయిన సత్యనారాయణ, దండబోయిన వీరేష్ యాదవ్, బబ్బురి వెంకటేష్ గౌడ్, కంసాని స్వామి, వాసం రమేష్, గాదపాక క్రాంతి, బుడుగే సత్తయ్య గౌడ్, పాతగుట్ట రోడ్డు బాధితులు కంసాని రేవతి, కంసాని లక్ష్మి, కంసాని కాళీ, కంసాని శేఖర్, కంసాని అరవింద్, కంసాని మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అసౌకర్యాలతో భక్తులకు దర్శనమిస్తున్న యాదగిరిగుట్ట



నవంబర్ 18, భారత శక్తి (యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి):యాదగిరిగుట్టకు వచ్చే భక్తులకు అసౌకర్యాలు దర్శనమిస్తున్నాయని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గోదా శ్రీరాములు విమర్శించారు. మంగళవారం నాడు భారత కమ్యూనిస్ట్ పార్టీ(సిపిఐ) పట్టణ శాఖ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు నేతృత్వంలో భక్తులకు కలుగుతున్న అసౌకర్యాలు, భక్తులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు తెలుసుకోవడం కోసం దేవాలయ పరిసర ప్రాంతాలు, కొండపైన, కొండకింద పరిశీలించడం జరిగింది. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గోదా శ్రీరాములు మాట్లాడుతూ పరిశీలనలో 100 సమస్యలు ఉన్నాయని, ఈ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం రూపంలో కార్యనిర్వాణాధికారి, దేవాలయ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ, స్థానిక శాసనసభ్యులు, మంత్రి, ముఖ్యమంత్రి వరకు శాస్త్రీయ పద్ధతిలో వారి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఏసీబీ దాడిలో దొరికిన ఆలయ అధికారి రామారావు గురించిన అవినీతికి సంబంధించిన పూర్తి వివరాలు బహిర్గతం చేయాలని, దేవాలయ అధికారులు కూడా ఆ సంఘటన మీద స్పందించాలని డిమాండ్ చేశారు. భక్తులకు సరియైన వసతి గదులు లేక ఇబ్బంది పడుతున్నారని, బస్టాండ్ ఆవరణలో పూర్తిగా అసౌకర్యంగా ఉందని, అధిక ధరలతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల స్థానాల్లో ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, బండి జంగమ్మ, కొల్లురి రాజయ్య, పేరబోయిన మహేందర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, పట్టణ సహాయ కార్యదర్శి పేరబోయిన బంగారి, మండల కార్యవర్గ సభ్యులు అరె పుష్ప, గోపగాని రాజు, రాయగిరి బాలకిషన్, గుండు వెంకటేష్, మద్దూరు భాగ్య, పాకాలపాటి రాజు, సుబ్బురి నరసింహ, కోకల రవి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు సమాజ నిర్దేశకులు

## టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి

### నూతన కార్యవర్గానికి ఘన సన్మానం



కరీంనగర్, నవంబర్, 18 (భారతశక్తి ప్రతినిధి):

జర్నలిస్టులు సమాజ నిర్దేశకులనిటీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు వారధిలా పనిచేస్తున్నారని కొనియాడారు.

మంగళవారం స్థానిక వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కరీంనగర్ జిల్లా శాఖ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గాన్ని వారు అభినందించి, శాలువలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు, ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు, రాష్ట్ర కార్యదర్శి హర్మిందర్ సింగ్,జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి డబ్ల్యూజెఐ నూతన అధ్యక్షుడు దారం జగన్నాథరెడ్డి, ఉపాధ్యక్షుడు మొగురం రమేష్, సంయుక్త కార్యదర్శి గంగిపల్లి రమేష్, కోశాధికారి చిటుమల్ల మహేందర్, కార్యవర్గ సభ్యులు అనుగు శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ తదితరులను శాలువాలతో సన్మానించారు.డబ్ల్యూజెఐ నూతన కార్యవర్గం జర్నలిస్టుల ఐక్యత,హక్కుల సాధన కోసం కృషి చేస్తుందనే ఆశాభవాన్ని ఎన్జీవోల నాయకులు వ్యక్తం చేశారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పత్రికా రంగంలో సేవలు, యూనియన్ కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు పరస్పరం చర్చించారు. కార్యక్రమంలో దగ్గిజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి సత్యనారాయణ పాల్గొన్నారు.

# భైంసా మార్కెట్ యార్డులో సోయా రైతులతో మాట్లాడిన బీఆర్ఎస్ నేత కేటీఆర్



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,నవంబర్ 18: (భారత శక్తి) భైంసా రైతులతో జరిగిన చర్చలో కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.కేటీఆర్ మాట్లాడుతూ"రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తేమ, రంగు పేరిట సోయా కొనుగోళ్లను నిలిపివేసి రైతులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టేస్తోంది," అని ఆరోపించారు."బీఆరెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు%ా% ఎకరాకు 12 క్వింటాల్ల సోయా కొనుగోలు జరిగేది. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కొనుగోలు పరిమాణాన్ని 7 క్వింటాల్లకు తగ్గించారని" కేటీఆర్ పేర్కొన్నారు.పత్తి రైతుల విషయంలో కూడా ఇదే అన్యాయం జరుగుతోందని అన్నారు.

తేమ శాతం పేరిట పత్తి రైతులను మోసగించింది," అని స్పష్టం చేశారు. అంతేకాకు"ఇక్కడ స్థానికంగా బీజేపీ నేతలు%ా% ఎంపీ, ఎమ్మెల్యేలు ఉన్నా%ా% రైతుల కోసం ఒక మాట మాట్లాడే పరిస్థితి లేదు. ప్రజా సమస్యలపై ఎలాంటి పాత్ర పోషించట్లేదు," అంటూ కేటీఆర్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జదవ్. అదిలాబాద్ మాజీ మంత్రి జోగు రామన్న. డాక్టర్ పడకంటి రమాదేవి. డాక్టర్ కిరణ్ కోమ్రేవర్ .విలాస్ గాదేవర్. లోలం శ్యాంసుందర్. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు పాల్గొన్నారు.




## క్లౌడ్‌ఫ్లేర్ డౌన్
## X, ఓపెన్ ఏఐ సేవల్లో అంతరాయం

క్లౌడ్, సీడీఎన్ సర్వీస్‌ల ప్రొవైడర్ క్లౌడ్‌ఫ్లేర్‌లో అంతరాయం నెలకొంది. దీంతో ఎక్స్, ఓపెన్ ఏఐ సంస్థల సేవలు నిలిచిపోయాయి. ఆయా వెబ్‌సైట్లు ఓపెన్ చేస్తుంటే 'ఎర్రర్ కోడ్ 500' అని వస్తోంది. వీటితోపాటు పేపాల్, ఉబర్ లాంటి సర్వీసుల కూడా సరిగ్గా పని చేయడం లేదు. డౌన్‌డిటెక్టర్ వెబ్‌సైట్ ప్రకారం భారత కాలమానం ప్రకారం సాయంత్రం 4.37 గంటలకు సమస్య మొదలైంది. మరోవైపు ఈ విషయంలో క్లౌడ్‌ఫ్లేర్ టీమ్ స్పందించింది. ప్రస్తుతం తమ బృందం సమస్యను సరిదిద్దే పనిలో ఉందని పేర్కొంది. ఎక్స్ ఓపెన్ చేస్తుంటే ఫీడ్ చూడలేకపోతున్నామని, పోస్ట్ చేయలేకపోతున్నామని వినియోగదారులు ఫిర్యాదు చేస్తున్నారు. 'ఎక్స్' ఖాతాలను తెరవగానే ఖాళీ పేజీ దర్శనమిస్తోందని పలువురు యూజర్లు ఇతర సామాజిక మాధ్యమాల వేదికగా ఫిర్యాదులు చేస్తున్నారు.

## వాహనాల ఫిట్‌నెస్ టెస్ట్ ఫీజులు భారీగా పెంపు



దిల్లీ: వాహనాల ఫిట్‌నెస్ టెస్ట్ ఫీజులు భారీగా పెరిగాయి. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేసింది. 'సెంట్రల్ మోటార్ వెహికల్స్ రూల్స్'లో అందుకు సంబంధించిన మార్పులు చేసింది. ఛార్జీలు దాదాపు పదింతల వరకు పెరగడం గమనార్హం. కొత్త ఫీజులు దేశవ్యాప్తంగా తక్షణమే అమల్లోకి వస్తున్నట్లు నోటిఫికేషన్‌లో ప్రభుత్వం పేర్కొంది.

**10 ఏళ్ల నుంచే**

గతంలో 15 ఏళ్లు దాటిన వాహనాలకు మాత్రమే ఫిట్‌నెస్ టెస్ట్ ఫీజులను నిర్ణయించారు. తాజా సవరణలో 10 ఏళ్లు పైబడిన వాహనాలకు కూడా ఛార్జీలు పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు వెహికల్స్‌ను వాటి వయసును బట్టి 1015 ఏళ్లు, 15 20 ఏళ్లు, 20ఏళ్లు పైబడిన.. ఇలా మూడు కేటగిరీలుగా వర్గీకరించారు.

**కొత్త ఫీజులు ఇలా..**

హెవీ కమర్షియల్ వెహికల్స్ ఫిట్‌నెస్ టెస్ట్ ఫీజు భారీగా పెరిగింది. 20 ఏళ్లు దాటిన ట్రక్కు లేదా బస్సుకు ఇప్పుడు రూ.25,000 చెల్లించాలి. గతంలో ఇది రూ.2,500గా ఉండేది.
20 ఏళ్లు దాటిన మీడియం కమర్షియల్ వెహికల్స్‌కు ఫీజును రూ.20,000గా నిర్ణయించారు. గతంలో ఇది రూ.1,800గా ఉంది. లైట్ మోటార్ వెహికల్స్ ఇప్పుడు రూ.15,000, త్రీవీలర్స్ రూ.7,000, టూవీలర్స్ రూ.2,000 చెల్లించాల్సి ఉంటుంది. 1015 ఏళ్ల మధ్యనున్న వాహనాల ఫిట్‌నెస్ టెస్ట్ ఫీజులను కూడా ప్రభుత్వం పెంచింది. ఈ కేటగిరీలోని మోటార్స్‌సైకిల్స్‌కు రూ.400, LMVలకు రూ.600, మీడియం అండ్ హెవీ కమర్షియల్ వెహికల్స్‌కు రూ.1,000 చెల్లించాలి.

**కాలుష్యం తగ్గించడం కోసమే**

కాలుష్యానికి కారణమవుతున్న పాత వాహనాలను తొలగించాలనే ఉద్దేశంతోనే రేట్లను సవరించినట్లు ప్రభుత్వం వివరించింది. దీనివల్ల 'వెహికల్ స్క్రాపేజ్ పాలసీ'కి మద్దతు లభిస్తుందని తెలిపింది. ఫిట్‌నెస్ టెస్ట్ ఫీజులు భారీగా ఉంటే ఓనర్లు అంత మొత్తం చెల్లించడానికి బదులు కొత్త వాహనాలను కొనుగోలు చేయడానికి మొగ్గుచూపుతారని అభిప్రాయపడింది.

## ఎలీ లిల్లీ అల్జీమర్స్ ఔషధానికి
## సీడీఎస్‌సీఓ అనుమతి



దిల్లీ: అల్జీమర్స్ చికిత్సకు సంబంధించి ఎలీ లిల్లీ అండ్ కంపెనీ (ఇండియా) రూపొందించిన ఔషధానికి జాతీయ ఔషధ నియంత్రణ సంస్థ అనుమతులు మంజూరు చేసింది. తాము రూపొందించిన డోననేమాబ్ (4350 ఎంజీ/ 20ఎంఎల్) ఔషధాన్ని దేశీయంగా విక్రయించేందుకు డ్రగ్ రెగ్యులేటర్ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (CDSCO) నుంచి ఆమోదం లభించినట్లు కంపెనీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. అల్జీమర్స్ ప్రారంభ లక్షణాలు కలిగిన ఉన్న పెద్దల్లో వ్యాధి చికిత్స కోసం ప్రతి నాలుగు వారాలకు ఇంట్రావీనస్ (ఐవీ) ఇన్ఫ్యూషన్ ద్వారా ఈ ఔషధాన్ని ఇవ్వాల్సి ఉంటుందని తెలిపింది. స్వల్ప మతిమరుపు కలిగిన వారికీ ఈ ఔషధం పనిచేస్తుందని పేర్కొంది. భారత్‌లో అల్జీమర్స్‌తో బాధపడేవారి అవసరాలను తీర్చేందుకు ఉద్దేశించిన తమ మిషన్‌లో నియంత్రణ సంస్థ నుంచి అనుమతులు లభించడం కీలకమైలురాయి అని ఎలీ లిల్లీ ఇండియా ప్రెసిడెంట్, జనరల్ మేనేజర్ విన్‌స్లూ టక్కర్ పేర్కొన్నారు. అల్జీమర్స్‌తో బాధపడుతున్న వారికి, వారి కుటుంబ సభ్యులకు ఊరట కల్పించడంతో పాటు వ్యాధిగ్రస్తులకు మరింత మెరుగైన జీవనాన్ని అందించడం తమ ఉద్దేశమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మతిమరుపుతో బాధపడుతున్న 6070 శాతం మందిలో అల్జీమర్స్ వ్యాధి ఉంటోందని కంపెనీ తెలిపింది. భారత్‌లో ఈ సంఖ్య చాలా ఎక్కువని పేర్కొంది. 2030 నాటికి భారత్‌లో సుమారు 80 లక్షల మంది మతిమరుపుతో బాధపడేవారు ఉంటారని, అందులో అల్జీమర్స్ బాధితుల సంఖ్య కూడా ఎక్కువగా ఉంటుందని కంపెనీ అంచనా వేస్తోంది.



## భారత్‌బంగ్లాదేశ్
## సిరీస్ వాయిదా..?

వచ్చేనెలలో భారత మహిళల జట్టు, బంగ్లాదేశ్ మధ్య జరగాల్సి ఉన్న పరిమిత ఓవర్ల సిరీస్ వాయిదా పడినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణ శిక్ష నేపథ్యంలో ఇరు దేశాల సంబంధాల్లో ప్రతిష్టంభన నెలకొంది. ఈ నేపథ్యంలో సిరీస్‌ను వాయిదా వేసినట్లు సమాచారం. ఐసీసీ ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా వచ్చే నెలలో బంగ్లాదేశ్ మహిళల జట్టు భారత పర్యటనకు వచ్చి మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడాల్సి ఉంది. కోల్‌కతా, కటక్‌లో మ్యాచ్‌లు నిర్వహించాలని భావించారు. మ్యాచ్‌ల తేదీలు కూడా ఇంకా ఖరారు చేయలేదు. ఈ సిరీస్ జరగాల్సిన సమయంలో ప్రత్యామ్నాయ సిరీస్‌కు బీసీసీఐ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. 'మేం డిసెంబరులో ప్రత్యామ్నాయ సిరీస్‌ను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తాం. అందు కోసం వేరే బోర్డులతో సంప్రదింపులు జరుపుతున్నాం. బంగ్లాదేశ్‌తో సిరీస్‌కు సంబంధించినంత వరకు మేం ముందుకు వెళ్లట్లేదు' అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. దేశంలో విద్యార్థుల ఆందోళనలతో ప్రధాని పదవి వీడిన షేక్ హసీనా.. గతేడాది ఆగస్టులో బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు వచ్చారు. నాటినుంచి దిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు. స్వదేశంలో ఆందోళనల సమయంలో మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారని ఆమెపై కేసులు నమోదయ్యాయి. వాటిని విచారించిన స్థానిక 'ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్' ఐసీటీ సోమవారం హసీనాను దోషిగా తేల్చింది. ఈ క్రమంలోనే ఆమెకు మరణ శిక్ష విధించింది. ఈ తీర్పును వ్యతిరేకిస్తూ.. హసీనా మద్దతుదారులు బంగ్లాదేశ్‌లో ఆందోళనలు చేపట్టారు.




## గిల్ ఆడేది అనుమానమే..
## ఆఖరి నిమిషంలో ఆదుకునేది ఎవరు?




భారత్, సౌతాఫ్రికా మధ్య నవంబర్ 22 నుంచి రెండో టెస్టు మొదలుకానుంది. ఈ మ్యాచ్‌కు గువాహటిలోని బర్సపరా స్టేడియం ఆతిథ్యమివ్వనుంది. ఈ మైదానంలో టెస్టు మ్యాచ్ జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇప్పటికే కోల్‌కతాలో జరిగిన తొలి మ్యాచ్‌లో ఓడిన టీమ్‌ఇండియాకు గువాహటి టెస్టు చాలా కీలకమైనది. ఈ మ్యాచ్‌లో భారత్ ఓడితే సఫారీలు చరిత్ర సృష్టిస్తారు. ఎందుకంటే 25 సంవత్సరాల తర్వాత ఆ జట్టు భారత్‌తో టెస్టు సిరీస్ సాధిస్తుంది. ఈ ప్రమాదం తప్పాలంటే టీమ్‌ఇండియా గట్టిగా పోరాడక తప్పదు. అయితే, భారత జట్టును ఓ సమస్య కలవరపెడుతోంది. తొలి టెస్టులో మెడ నొప్పి కారణంగా శుభ్‌మన్ గిల్ ఆట మధ్యలోనే మైదానాన్ని వీడాడు. అతను రెండో టెస్టులో దాదాపు ఆడకపోవచ్చు. మరి గిల్ ఆడకపోతే నాలుగో స్థానంలో ఎవరు ఆడతారనే ఆసక్తికరంగా మారింది. శుభ్‌మన్ మ్యాచ్‌కు దూరమైతే తుది జట్టులోకి తీసుకోవడానికి ఇద్దరు బ్యాటర్లు మాత్రమే అందుబాటులో ఉన్నారు. వారే సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్. కానీ, వీరిద్దరూ ఎడమ చేతివాటం బ్యాటర్లే కావడం సమస్యగా మారింది. భారత్, సౌతాఫ్రికా మధ్య నవంబర్ 22 నుంచి రెండో టెస్టు మొదలుకానుంది. ఈ మ్యాచ్‌కు గువాహటిలోని బర్సపరా స్టేడియం ఆతిథ్యమివ్వనుంది. ఈ మైదానంలో టెస్టు మ్యాచ్ జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇప్పటికే కోల్‌కతాలో జరిగిన తొలి మ్యాచ్‌లో ఓడిన టీమ్‌ఇండియాకు గువాహటి టెస్టు చాలా కీలకమైనది. ఈ మ్యాచ్‌లో భారత్ ఓడితే సఫారీలు చరిత్ర సృష్టిస్తారు. ఎందుకంటే 25 సంవత్సరాల తర్వాత ఆ జట్టు భారత్‌తో టెస్టు సిరీస్ సాధిస్తుంది. ఈ ప్రమాదం తప్పాలంటే టీమ్‌ఇండియా గట్టిగా పోరాడక తప్పదు. అయితే, భారత జట్టును ఓ సమస్య కలవరపెడుతోంది. తొలి టెస్టులో మెడ నొప్పి కారణంగా శుభ్‌మన్ గిల్ ఆట మధ్యలోనే మైదానాన్ని వీడాడు. అతను రెండో టెస్టులో దాదాపు ఆడకపోవచ్చు. మరి గిల్ ఆడకపోతే నాలుగో స్థానంలో ఎవరు ఆడతారనే ఆసక్తికరంగా మారింది. శుభ్‌మన్ మ్యాచ్‌కు దూరమైతే తుది జట్టులోకి తీసుకోవడానికి ఇద్దరు బ్యాటర్లు మాత్రమే అందుబాటులో ఉన్నారు. వారే సాయి సుదర్శన్ దేవ్‌దత్ పడిక్కల్. కానీ, వీరిద్దరూ ఎడమ చేతివాటం బ్యాటర్లే కావడం సమస్యగా మారింది. నాలుగో స్థానం బ్యాటర్ కోసం టీమ్‌ఇండియా ముందు మరో ఆప్షన్ కూడా ఉంది. అభిమన్యు ఈశ్వరన్, సర్ఫరాజ్ ఖాన్, రుతురాజ్ గైక్వాడ్, కరుణ్ నాయర్‌లను పరిశీలించొచ్చు. కానీ, అభిమన్యు, సర్ఫరాజ్ ఇటీవల కాలంలో దేశవాళీ క్రికెట్‌లో పెద్దగా స్కోర్లు చేయలేదు. రుతురాజ్ మాత్రం ఫామ్‌లో ఉన్నాడు. అతను సెప్టెంబరు నుంచి ఎనిమిది ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి రెండు సెంచరీలు, రెండు అర్ధ శతకాలు సాధించాడు. ప్రస్తుతం సౌతాఫ్రికాఎతో జరుగుతున్న అనధికార వన్డే సిరీస్‌లో గైక్వాడ్ 117, 68 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆశించిన ప్రదర్శన చేయక టెస్టు జట్టుకు దూరమైన కరుణ్ నాయర్ కూడా ప్రస్తుతం మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. ప్రస్తుతం రంజీ ట్రోఫీలో అతను నాలుగు మ్యాచ్‌ల్లో వరుసగా 73, 8, 174*, 233, 4, 15 స్కోర్లు చేశాడు. కానీ, కరుణ్‌పై టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్ మరోసారి కరుణ చూపడం డౌటే! మ్యాచ్‌కు ఇంకా మూడ్రోజులే సమయం ఉండటంతో వారు ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి. జట్టులోకి ఎవరొచ్చినా బాగా ఆడి భారత్‌ను సిరీస్ ఓటమి నుంచి కాపాడాలని అభిమానులు కోరుకుంటున్నారు.





## టాస్మాక్ కుంభకోణంలో పేరు..
# స్పందించిన కయాదు లోహర్



తమిళనాడులో మద్యం రిటైలర్ 'టాస్మాక్' కుంభకోణంలో తన పేరు ఉందంటూ వచ్చిన వార్తలు చూసి ఎంతగానో బాధపడ్డానని నటి కయాదు లోహర్ తెలిపారు. తనపై వచ్చిన రూమర్స్‌పై తాజాగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. తమిళనాడులో సంచలనమైన టాస్మాక్ కుంభకోణంలో భాగమైన వారు నిర్వహించిన ఓ పార్టీకి కయాదు లోహర్ హాజరయ్యారని, అందుకు ఆమె రూ.35 లక్షలు తీసుకున్నారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. దీన్ని ఆమె ఖండించారు. "ఇలాంటి వార్తలు వచ్చినప్పటికీ బాధపడకుండా ముందుకు సాగడం సులభం అని ప్రజలు అనుకుంటారు. కానీ, అది చాలా కష్టం. ఆ వార్తలు చూసి నేనెంతో బాధపడ్డా. నా కలలను నేరవేర్చుకోవడం కోసం ఇండస్ట్రీలో కష్టపడుతూ ముందుకు సాగుతున్న సమయంలో ఇలాంటి ఆరోపణలు రావడం బాధించింది" అని తెలిపారు. ఇటీవల 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' సినిమాతో కయాదు లోహర్ తెలుగు ప్రేక్షకులనూ అలరించారు. ప్రస్తుతం విశ్వక్‌సేన్ సరసన 'ఫంకీ'లో నటిస్తున్నారు.

## ఈ వారం థియేటర్ చిత్రాలు!

### మరో వైవిధ్యమైన కథతో అల్లరి నరేశ్





12a railway colony "చాలా విభిన్న కోణాలున్న కథతో రూపొందిన సినిమా '12ఎ రైల్వే కాలనీ'' అంటున్నారు అల్లరి నరేశ్. ఆయన హీరోగా నటించిన చిత్రమిది. కామాక్షి భాస్కర్ల హీరోయిన్. నాని కాసరగడ్డ దర్శకుడు. శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్‌కుమార్ సమర్పణలో అనిల్ విశ్వనాథ్ షో రన్నర్‌గా వ్యవహరించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ మూవీ నవంబరు 21న ప్రేక్షకుల ముందుకురానుంది. ఆద్యంతం థ్రిల్ పంచేలా సినిమాను తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.

**భావోద్వేగాలను పంచే రాజు వెడ్స్ రాంబాయి**





Raju Weds Rambai Movie 'లిటిల్ హార్ట్స్' లాంటి విజయం తర్వాత ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్స్ నుంచి వస్తున్న మరో చిత్రం 'రాజు వెడ్స్ రాంబాయి'. అఖిల్, తేజస్వీరావ్ జంటగా నటించిన ఈ సినిమాని సాయిలు కంపాటి తెరకెక్కించారు. రాహుల్ మోపిదేవితో కలిసి దర్శకుడు వేణు ఊడుగుల నిర్మించారు. చైతు జొన్నలగడ్డ, అనిత చౌదరి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈనెల 21న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్ర క్లైమాక్స్ మదిని బరువెక్కించేలా ఉండనున్నట్లు ట్రైలర్‌ను తీర్చిదిద్దిన తీరును బట్టి అర్థమవుతోంది.

**మిస్టరీ థ్రిల్లర్ కథతో..**




Mufti Police || అర్జున్, ఐశ్వర్యా రాజేశ్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'మఫ్టీ పోలీస్'. దినేశ్ లక్ష్మణన్ దర్శకత్వం వహించారు. ఈ మిస్టరీ థ్రిల్లర్ ఈనెల 21న రిలీజ్ కానుంది. కమర్షియల్ సినిమా ప్రపంచంలో ఇలాంటి ఒక వాస్తవ కథను ప్రేక్షకులకు చెప్పాలని దర్శకుడు భావించడం పెద్ద సాహసమని చిత్ర బృందం చెబుతోంది.

**థ్రిల్ ప్రాప్తిరస్తు అంటున్న ప్రియదర్శి..**



Premante || ప్రియదర్శి, ఆనంది జంటగా నటించిన చిత్రం 'ప్రేమంటే'. థ్రిల్ ప్రాప్తిరస్తు ఉపశీర్షిక. కొత్త దర్శకుడు నవనీత్ శ్రీరామ్ తెరకెక్కించిన ఈ సినిమా ఈనెల 21న ప్రేక్షకుల ముందుకురానుంది. లవ్, కామెడీతోపాటు థ్రిల్లింగ్ అంశాలు ఈ సినిమాలో మెండుగా ఉన్నట్టు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది.

## సినిమా



# మళ్లీ వాయిదా!

తమిళ హీరో సూర్య తమ్ముడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన కార్తీ చాలా తక్కువ టైమ్‌లోనే తనకంటూ ప్రత్యేక గుర్తుంపు తెచ్చుకున్నాడు. డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ ఆడియన్స్‌ను మెప్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు. అలాంటి హీరో నటిస్తున్న వా వాతియార్ మూవీ చాలా రోజులుగా సెట్స్ పైనే ఉంది. నలన్ కుమారస్వామి తెరకెక్కిస్తున్న ఈ మూవీలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తుంది. ఎప్పుడో 2023లో మొదలైన ఈ సినిమా ఇంకా రిలీజ్ కాలేదు. ఎప్పటికప్పుడు కొత్త రిలీజ్ డేట్స్‌ను ప్రకటించడం, ఆ తర్వాత వాయిదా వేయడం చిత్ర యూనిట్‌కు చాలా మామూలైపోయింది. ఓటీటీ డీల్ కారణంగానే ఇది పలుమార్లు వాయిదా పడ్డట్టు తెలుస్తోంది. మేకర్స్ ఆశించిన రేట్ రాకపోవడంతో నిర్మాత జ్ఞానవేల్ రాజా ఈ సినిమాను మరోసారి వాయిదా వేసినట్లు లేటెస్ట్ టాక్.

# తిండితో బాధపడ్డ



దంగల్ మూవీలో క్రీడాకారిణిగా నటించింది ఫాతిమా సనా షేక్. ఆ సినిమా పాన్ ఇండియాలో సంచలన విజయం సాధించడమే కాకుండా చైనాలో ఇప్పటికీ అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా రికార్డులకెక్కింది. అయితే ఆ మూవీ షూటింగ్ సమయంలో తాను ఎదుర్కొన్న బులిమియా వ్యాధి గురించి తాజాగా వెల్లడించిందామె. ఆమెకు అతిగా తినే అలవాటు ఉండేదట. ఒక్కోసారి ఆహారం విషంగా మారిపోయేదట. దీంతో రోజూ కనీసం గంటన్నర సేపు జిమ్‌కు కేటాయించేదట. సినిమా కోసం 3వేల కేలరీలు పెరగాలని తిని.. షూటింగ్ తర్వాత కూడా అదే విధానం కొనసాగించడంతో తిండిపై విసుగొచ్చిందట. కానీ తిండి మానేయలేని పరిస్థితి. గంటల తరబడి అతిగా తినడం, ఆకలితో ఉండటం అనే రెండు విపరీత పరిస్థితితుల మధ్య జీవించినట్లు చెప్పింది. ఒక సంవత్సరం పాటు ఈ వ్యాధితో పోరాడినట్లు వెల్లడించింది. తాజాగా ఆమె విజయ్ వర్మ జంటగా నటించిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్ గుస్తాక్ ఇష్క్ త్వరలో రిలీజ్ కానుంది.

# క్యూట్ తెలుగు



సూపర్ స్టార్ మహేశ్‌బాబు హీరోగా ఎస్ ఎస్ రాజమౌళి తెరకెక్కిస్తున్న వారణాసి టైటిల్ అనౌన్స్‌మెంట్ ఇటీవల రామోజీ ఫిల్మ్‌సిటీలో జరిగిన విషయం తెలిసిందే. బాలీవుడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ఆ ఈవెంట్‌లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. స్టేజ్ పై హలో హైదరాబాద్ అంటూ అభిమానులను పలకరించిన ఈ భామ.. తగలబెట్టేద్దామా? అంటూ క్యూట్‌గా అనడం హైలైట్ అవుతోంది. ఈవెంట్ కోసం ఆమె ప్రాక్టీస్ చేసిన వీడియో సోషల్ మీడియాలో షేర్ చేయగా ప్రస్తుతం వైరల్ అవుతోంది. సినిమాల్లో కంటే ఆడియన్స్ ముందు తెలుగులో మాట్లాడటం చాలా కష్టం అని పేర్కొంది. తెలుగు మాట్లాడటం కోసం ఒక స్పెషల్ డైరీ కూడా మెయింటెన్ చేస్తుంది. ఈ వీడియో చూసిన నెటిజన్లు క్యూట్ తెలుగు, డెడికేషన్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రియాంక ఈ మూవీలో మందానికి పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ భారీ హైప్ క్రియేట్ చేస్తోంది.

# భవిష్యత్ భాగ్యనగరం ఫ్యూచర్ సిటీనే: కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

* **గ్లోబల్ సమ్మిట్‌తో మారనున్న మహేశ్వరం ముఖచిత్రం**

కందుకూరు: మహేశ్వరం, నవంబర్ 18 /భారత శక్తి ప్రతినిధి : మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు పరిధిలో అభివృద్ధి వేగం మరింత వేగవంతం కానుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కె.ఎల్.ఆర్) అన్నారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాదులో జరగనున్న గ్లోబల్ సమ్మిట్‌కు ముందుగా ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన





శుక్రవారం పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత విద్య, ఆరోగ్య, పరిశోధన మరియు వివిధ రంగాల సంస్థలను ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంతోనే ఈ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు సిద్ధమవుతున్నారని తెలిపారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఇది కీలక వేదిక కానుందని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ పరిపాలన భవన్ నిర్మాణ పనులను కూడా కేఎల్ఆర్ పరిశీలించారు. ఇప్పటికే స్కిల్ యూనివర్శిటీతో పాటు పలు కీలక భవనాల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. సంబంధిత మ్యాప్‌లు, ప్రణాళికలను అధికారులు వివరించగా, కేఎల్ఆర్ సమగ్రంగా పరిశీలించారు. హైదరాబాద్‌లో భారీగా జరగనున్న ఈ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ కోసం ప్రభుత్వం నాలుగు ప్రాధాన్య ప్రాంతాలను ఎంపిక చేసినట్లు లక్ష్మారెడ్డి వెల్లడించారు. భవిష్యత్ భాగ్యనగరం అనగానే గుర్తుకొచ్చేది ఫ్యూచర్ సిటీనే అవుతుంది. మహేశ్వరం అంతర్జాతీయ ప్రాముఖ్యతను సంతరించుకునే రోజులు సమీపంలోనే ఉన్నాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ యూనివర్సిటీలలో అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయండి

* **డిమాండ్ చేసిన టి.ఎస్.టి.సి.ఈ.ఏ. రాష్ట్ర అధ్యక్షులు ఈనిని సంతోష్ కుమార్..**
* **12 ప్రభుత్వ యూనివర్సిటీలలో దాదాపు 2917 అధ్యాపకుల పోస్టులు ఖాళీ..**
* **ఉన్నత విద్యకు దూరం అవుతున్న సామాన్య మధ్యతరగతి, పేద విద్యార్థులు..**



హైదరాబాద్, నవంబర్ 18 (భారత శక్తి) : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 12 ప్రభుత్వ యూనివర్సిటీ లలో ఖాళీగా ఉన్న 2817 అధ్యాపకుల (బోధన /బోధనేతర ) పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ చైర్మన్ కి, ఛాన్సలర్ (గవర్నర్) కి తెలంగాణ స్కూల్స్ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్ వినతి పత్రం పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీల భర్తీ ఇప్పుడు అప్పుడు అంటూ కాలం వెళ్లదీస్తూ వస్తున్నారు. కానీ అధ్యాపకుల పోస్టుల భర్తీ మాత్రం కావడం లేదు. దీనితో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువే కళాశాలలో అధ్యాపకుల కొరతతో ప్రభుత్వ విద్యకు దూరం అవుతున్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలల కాలేజీలలో ఈ సంవత్సరం చాలా తక్కువ మంది విద్యార్థులు జాయిన్ అవుతున్నారు.. కారణం అధ్యాపకులు లేకపోవడం, సరైన వసతులు లేకపోవడంతో వారు ముందుకు రావడం లేదన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయా యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేసారు.

## ఊపిరి ఆగకూడదంటే సిగరెట్లు ఆపాలి!

* **పొగతాగేవారిలోనే ఎక్కువగా సీఓపీడీ**
* **ఊపిరితిత్తుల్లో నయం చేయలేని వ్యాధి**
* **రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్**




ఎల్బీనగర్, నవంబర్ 18 (భారత శక్తి): ''క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీఓపీడీ) అనేది ఎక్కువకాలం పాటు పొగ తాగడం, లేదా పీల్చడం వల్ల ఊపిరితిత్తుల్లో వచ్చే తీవ్ర సమస్య. దీన్ని పూర్తిగా నయం చేయడం దాదాపు సాధ్యం కాదు. మధుమేహం, రక్తపోటు లాంటివి మన చేతుల్లో లేని, మనం నియంత్రించలేని వ్యాధులు. అదే సీఓపీడీ అయితే మనం సిగరెట్లు కాల్చకుండా ఉంటే చాలు.. మన దరి చేరదు. కాలుష్యం బారిన పడకుండా, పొగ తాగకుండా ఉంటే చాలావరకు పెద్దవయసులో ఈ వ్యాధి రాకుండా చూసుకోవచ్చు. అంటే మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది. దురలవాట్లకు దూరంగా ఉంటే ఇలాంటి సమస్యలు మీ దరిచేరకుండా ఉంటాయి. అందువల్ల ఊపిరి ఆగిపోకుండా ఉండాలంటే సిగరెట్లు కాల్చడం ఆపాల్సిందే'' అని రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు తెలిపారు. అంతర్జాతీయ సీఓపీడీ దే సందర్భంగా నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రిలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 'సీఓపీడీని వీలైనంత ముందుగా గుర్తిస్తే అప్పటివరకు ఊపిరితిత్తులకు అయిన నష్టాన్ని కొంతవరకైనా తగ్గించే అవకాశం ఉంటుంది. సాధారణంగా 60 ఏళ్ల తర్వాతే ఈ వ్యాధి లక్షణాలు బయటపడతాయి. అప్పుడు ఊపిరి అందడం కొంత తగ్గుతూ ఉంటుంది. ఎప్పుడో 20లలో చేసిన తప్పులకు 60లలో పడే శిక్ష ఇది. దీన్ని గుర్తించడానికి ఉన్న ఏకైక పరీక్ష.. పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ (పీఎఫ్టీ). సాధారణంగా దీనికి రూ.3వేల వరకు ఖర్చవుతుంది. అయితే, సీఓపీడీ దే సందర్భంగా కామినేని హాస్పిటల్స్ వారు ఈ నెల 22వ తేదీ వరకు రూ.400కే ఈ పరీక్షను, పల్మనాలజిస్టు కన్సల్టేన్సీని అందిస్తున్నారు. పొగతాగే అలవాటు ఉన్నవారు, ఇప్పటికే ఇబ్బంది పడుతున్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మీ ఆరోగ్యాన్ని సంరక్షించుకోండి.''సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ''రోజుకు 10 సిగరెట్ల చొప్పున 20 ఏళ్లు కాల్చినా, లేదా 20 సిగరెట్ల చొప్పున పదేళ్లు కాల్చినా సీఓపీడీ వచ్చే అవకాశం ఉంటుంది. ఇది సాధారణంగా 60 ఏళ్లు దాటిన తర్వాతే బయటపడే సమస్య. ఎప్పుడో సిగరెట్లు కాల్చి తర్వాత మానేశాం అనుకున్నా కూడా అప్పటికే ఈ నష్టం జరిగి ఉండొచ్చు. దాని లక్షణాలు మాత్రం 60 ఏళ్ల తర్వాత క్రమంగా మన రోగనిరోధక శక్తి తగ్గినప్పుడు బయటపడతాయి. సిగరెట్లు కాల్చడమే కాక.. పొయ్యి పొగ ఎక్కువగా పీలుస్తున్నా, తీవ్రమైన వాయుకాలుష్యానికి గురైనా కూడా ఈ ఇబ్బంది వచ్చే అవకాశం ఉంటుంది. అలాగని సిగరెట్లు కాల్చేవారందరికీ ఇది వస్తుందని చెప్పలేం. కేవలం 20% మందిలో మాత్రమే ఇది కనపడుతోంది. ఈ వ్యాధి ఉన్నవారు తప్పనిసరిగా న్యుమోనియా టీకా, ఇన్ఫ్లుయెంజా టీకాలు వేయించుకోవడం మంచిది. సీఓపీడీ వల్ల ఊపిరితిత్తుల్లోని శ్వాసనాళాలు బాగా సన్నబడి పోతాయి. అందువల్ల ఊపిరి అందడం కష్టమవుతుంది. ఆస్థమా ఉన్నవారికైతే దాన్ని పూర్తిగా నయం చేయగలం. కానీ సీఓపీడీని మాత్రం పూర్తిగా నయం చేయడం అసాధ్యం. పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ అనే పరీక్ష ద్వారానే దీన్ని గుర్తించగలం. అందువల్ల పొగతాగే అలవాటు ఉన్నా, పొగ వచ్చే పొయ్యిలను ఎక్కువ కాలం ఉపయోగించినా, తరచుగా వాయుకాలుష్యానికి గురవుతున్నా ఈ పరీక్ష చేయించుకోవడం మంచిది. ఊపిరితిత్తులు మరింత పాడవ్వకముందే వాటిని కాపాడుకోవాలి'' అని చెప్పారు.




రాచకొండ పోలీసులకు


## కృతజ్ఞతలు తెలిపిన కసిరెడ్డి

ఎల్బీనగర్, నవంబర్ 18 (భారత శక్తి): ఒక్క సాంకేతిక ఆధారం లేకుండా, పోలీసులకు చాలెంజ్ చేస్తూ, ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన భారీ దొంగతనాన్ని, నాలుగు, ఐదు రాష్ట్రాలలో తిరిగి, ఎంతో చాకచక్యంగా కేసును ఛేధించి దొంగలను అరెస్ట్ చేసిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు ఐపిఎస్ ని సిపి ప్రధాన కార్యాలయం నేరేడ్మెట్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రిలియంట్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన దొంగతనాన్ని త్వరగా ఛేదించి, కేసును ట్రేస్ చేసినందుకు సీపీకి, రాచకొండ పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చట్టాన్ని, శాంతిభద్రతలను కాపాడటంలో రాచకొండ పోలీసులు నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్నారని ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు తెలిపారు.

## పోలవరంబనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం పేరు మార్చి చేపడుతోంది: మంత్రి ఉత్తమ్



దిల్లీ, నవంబర్ 18 (భారత శక్తి): పోలవరం బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం పేరు మార్చి చేపడుతోందని, ఆ ప్రాజెక్టును పూర్తిగా వ్యతిరేకించామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రితో భేటీ అనంతరం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ''ఏపీ ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయి. ఆ ప్రాజెక్టును పరిగణనలోకి తీసుకోవద్దని కేంద్రమంత్రిని కోరాం. ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు భూ సేకరణ కోసం కర్ణాటక జీవో జారీ చేసింది. 519 మీటర్లకంటే ఎక్కువ ఎత్తు పెంచవద్దని సుప్రీంకోర్టు స్టే ఉంది. స్టే ఉండగానే కర్ణాటక ప్రభుత్వం ఎత్తు పెంచేందుకు చర్యలు చేపట్టింది. కర్ణాటక ప్రభుత్వం తెచ్చిన జీవోను కేంద్రజల్‌శక్తి మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. తెలంగాణలోని పలు ఇరిగేషన్ ప్రాజెక్టులను నిధులివ్వాలని కోరాం. మా ప్రభుత్వంలో కేఆర్ఎంబీ టెలిమెట్రీ స్టేషన్ పనుల్లో పురోగతి వచ్చింది. కేఆర్ఎంబీ టెలిమెట్రీ స్టేషన్ పనులు త్వరగా పూర్తి చేయాని అడిగాం.. మరో 20 టెలిమెట్రీ స్టేషన్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఫేజ్ 2లో 9, ఫేజ్ 3లో 11 నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు''



పదేళ్ల క్రితం నిర్వహించిన గ్రూప్2 ను

## రద్దు చేసిన తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్, నవంబర్ 18 (భారత శక్తి): పదేళ్ల క్రితం నిర్వహించిన గ్రూప్2 ను తెలంగాణ హైకోర్టు రద్దు చేసింది. 2015 16లో నిర్వహించిన గ్రూప్2 పరీక్షను రద్దు చేస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. హైకోర్టు ఆదేశాలను టీజీపీఎస్సీ ఉల్లంఘించిందని, పరిధిదాటి వ్యవహరించిందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పునర్ మూల్యాంకనం చేసి అర్హుల జాబితా నిర్ణయించాలని, ఈ ప్రక్రియ 8 వారాల్లో ముగించాలని హైకోర్టు ఆదేశించింది.

## సీసీఐ తుగ్లక్ నిర్ణయాలతో పత్తి రైతులకు కష్టాలు: హరీశ్‌రావు

వరంగల్, నవంబర్ 18 (భారత శక్తి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తప్పుడు విధానాలు, సీసీఐ తుగ్లక్ నిర్ణయాలతో పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. సీసీఐ ఎల్1, ఎల్2, ఎల్3 విధానాల కారణంగా.. గత రెండు రోజులుగా సీసీఐ, ప్రైవేట్ పత్తి కొనుగోళ్లు బంద్‌కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వరంగల్ ఎనుమాముల మార్కెట్‌ను పార్టీ నాయకులతో కలిసి హరీశ్ రావు సందర్శించారు. యాప్‌లో స్లాట్ బుకింగ్ నిబంధన, ఎకరానికి 7 క్వింటాళ్ల కొనుగోలు పరిమితిని తొలగించాలని



## రైతులు అధైర్యపడకండి.. మీకు అండగా BRS ఉంది: కేటీఆర్

నేరడిగొండ, నవంబర్ 18 (భారత శక్తి): కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి కష్టం లేకుండా చూశామని BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అప్పుడు ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి ధాన్యం గింజ కొన్నామన్నారు. మళ్లీ మనమే అధికారంలో వస్తామని.. రైతుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డ్‌లో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడేందుకు కేటీఆర్ వచ్చారు. ఆయనకు నేరడిగొండ టోల్ ప్లాజా వద్ద బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్వాగతం పలికారు. అనంతరం నేరడిగొండ జిన్నింగ్ మిల్లులో సోయాబీన్, మొక్క జొన్న పంట కొనుగోలు కేంద్రాలను కేటీఆర్ పరిశీలించారు. రైతులు అధైర్య పడవద్దని.. మీకు అండగా కేసీఆర్, భారత రాష్ట్ర సమితి పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు.

# రేపు సత్యసాయి, కడప జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

అమరావతి, నవంబర్ 18 (భారత శక్తి):ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు (నవంబరు 19) శ్రీ సత్యసాయి, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన రెండు కీలక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పుట్టపర్తిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొననుండగా, కడప జిల్లాలో 'అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్' రెండో విడత నిధులను విడుదల చేయనున్నారు. సీఎం చంద్రబాబు ఇవాళ సాయంత్రమే హైదరాబాద్ నుంచి నేరుగా పుట్టపర్తికి చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు. రేపు ఉదయం 9:25 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి రానున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన స్వాగతం పలుకుతారు. అనంతరం ఉదయం 10 గంటలకు ప్రధానితో కలిసి సాయి కుల్వంత్ హాల్‌లోని భగవాన్ శ్రీ సత్యసాయి మహా సమాధిని దర్శించుకుంటారు. ఆ తర్వాత శ్రీ సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో జరిగే శత జయంతి ఉత్సవాల్లో ఇరువురు నేతలు పాల్గొంటారు. ప్రధాని మోదీకి వీడ్కోలు పలికిన అనంతరం, మధ్యాహ్నం 1:15 గంటలకు ముఖ్యమంత్రి కడప జిల్లా పర్యటనకు బయలుదేరుతారు. కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రికి చేరుకుని అక్కడ 'అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్' పథకం రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి నిధులను జమ చేసి, అనంతరం ప్రసంగిస్తారు. ఈ రెండో విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ. 7,000 చొప్పున మొత్తం రూ. 3,135 కోట్లను ప్రభుత్వం జమ చేయనుంది. ఇప్పటికే ఈ ఏడాది ఆగస్టు 2వ తేదీన తొలి విడతగా అర్హులైన రైతులకు రూ. 7,000 చొప్పున ప్రభుత్వం అందించింది. తాజా విడతతో కలిపి ఈ పథకం ద్వారా రెండు విడతల్లో రైతులకు మొత్తం రూ. 6,309.44 కోట్ల ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది. పెండ్లిమర్రిలో నిధుల విడుదల కార్యక్రమానికి ముందు సీఎం స్థానిక గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటారు. ప్రభుత్వ కార్యక్రమం ముగిసిన తర్వాత స్థానిక పార్టీ కేడర్‌తో సమావేశమై, రాత్రికి అమరావతికి తిరిగి రానున్నారు.

## ఐబొమ్మ రవి కేసులో ఈడీ రంగప్రవేశం...

హైదరాబాద్, నవంబర్ 18 (భారత శక్తి):తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఈ కేసులో భారీగా ఆర్థిక అవకతవకలు, మనీలాండరింగ్ జరిగినట్లు అనుమానిస్తున్న ఈడీ, లోతైన దర్యాప్తు చేపట్టేందుకు సమాయత్తమవుతోంది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు, ఎఫ్ఐఆర్, దర్యాప్తు నివేదికలను తమకు అందించాలని కోరుతూ ఈడీ అధికారులు హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాశారు. పోలీసుల నుంచి వివరాలు అందిన వెంటనే ఈడీ అధికారులు తమ విచారణను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవికి బెట్టింగ్ యాప్‌ల ప్రకటనల ద్వారా భారీగా నిధులు అందినట్లు గతంలో పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అంతేకాకుండా, ఓ క్రిప్టో వాలెట్ నుంచి రవికి చెందిన ఎన్నారై ఖాతాకు ప్రతి నెలా రూ.15 లక్షలు బదిలీ అయినట్లు కూడా గుర్తించారు. ఈ నేపథ్యంలోనే విదేశీ నిధుల ప్రవాహం, హవాలా లావాదేవీలపై ఈడీ దృష్టి సారించింది. ఇప్పటికే పోలీసులు నిందితుడు రవికి చెందిన బ్యాంకు ఖాతాల్లోని సుమారు రూ.3.5 కోట్లను ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈడీ ఎంట్రీతో నిందితుడి బ్యాంకు ఖాతాల నిర్వహణ, నిధుల మళ్లింపుపై పూర్తి స్థాయిలో విచారణ జరగనుంది.

## రేపు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన

ఆంధ్రప్రదేశ్, నవంబర్ 18 (భారత శక్తి):ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడంతో పాటు, కోయంబత్తూరులో జరిగే రైతుల సదస్సులో పీఎం కిసాన్ 21వ విడత నిధులను విడుదల చేయనున్నారు. ఈ పర్యటనపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "నవంబర్ 19న పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనడం కోసం ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర సోదరీమణుల వద్దకు వెళ్లాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని పేర్కొన్నారు. సత్యసాయి బాబా సమాజ సేవను, ఆధ్యాత్మిక చైతన్యాన్ని గుర్తు చేసుకున్నారు. షెడ్యూల్ ప్రకారం, ప్రధాని బుధవారం ఉదయం 10 గంటలకు పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం చేరుకుని, శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని సందర్శించి నివాళులర్పిస్తారు. అనంతరం 10:30 గంటలకు జరిగే శత జయంతి ఉత్సవాల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా సత్యసాయి బాబా గౌరవార్థం ఒక స్మారక నాణెం, ప్రత్యేక స్టాంపులను విడుదల చేసి, సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అక్కడి నుంచి ప్రధాని మోదీ తమిళనాడులోని కోయంబత్తూరుకు బయలుదేరి వెళతారు. మధ్యాహ్నం 1:30 గంటలకు 'దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సు 2025'ను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూర్చేలా పీఎం కిసాన్ పథకం 21వ విడత కింద రూ. 18,000 కోట్లకు పైగా నిధులను విడుదల చేస్తారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాల నుంచి సుమారు 50,000 మంది రైతులు, నిపుణులు పాల్గొననున్నారు.

## మదీనా చేరుకున్న మంత్రి అజారుద్దీన్ బృందం..
## సహాయక చర్యలు ముమ్మరం

హైదరాబాద్, నవంబర్ 18 (భారత శక్తి):సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన 45 మంది ఉమ్రా యాత్రికుల కుటుంబాలకు సహాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందం మంగళవారం మదీనా నగరానికి చేరుకుంది. మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఈ బృందానికి నాయకత్వం వహిస్తున్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి బి. షఫియుల్లా, ఏఐఎంఐఎం ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్‌లతో కూడిన ఈ బృందం, సౌదీ అధికారులు మరియు జెడ్డాలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంతో సమన్వయం చేసుకుంటోంది. జెడ్డాలోని భారత కాన్సుల్ జనరల్ ఫహద్ అహ్మద్ ఖాన్‌తో తాము సమావేశమైనట్లు మంత్రి అజారుద్దీన్ 'ఎక్స్' లో పోస్ట్ చేశారు. "మృతుల కుటుంబాల ఆకాంక్షలకు అనుగుణంగా గౌరవప్రదంగా అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తున్నాం, ఈ కష్టకాలంలో వారికి అన్ని విధాలా అండగా నిలుస్తున్నాం" అని మంత్రి తెలిపారు. ఆదివారం రాత్రి మదీనా నగరానికి 30 కిలోమీటర్ల దూరంలో యాత్రికులతో వెళుతున్న బస్సు, డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో మంటలు చెలరేగి హైదరాబాద్‌కు చెందిన 45 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో ప్రాణాలతో బయటపడిన ఒక యాత్రికుడు స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మతపరమైన సంప్రదాయాల ప్రకారం మృతుల అంత్యక్రియలు సౌదీ అరేబియాలోనే నిర్వహించే అవకాశం ఉందని ప్రభుత్వం పేర్కొంది. సోమవారం జరిగిన తెలంగాణ కేబినెట్ సమావేశ నిర్ణయం మేరకు ఈ ఉన్నతస్థాయి బృందాన్ని సౌదీకి పంపారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు, అంత్యక్రియల్లో పాల్గొనేందుకు ప్రతి కుటుంబం నుంచి ఇద్దరిని సౌదీ అరేబియాకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు విదేశాంగ శాఖ, సౌదీ అధికారులతో సమన్వయం చేస్తూ సహాయక చర్యలను వేగవంతం చేశారు. బాధితులకు సహాయం అందించేందుకు జెడ్డాలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం మదీనాలో ఒక క్యాంప్ ఆఫీసును కూడా ఏర్పాటు చేసింది.

### హసీనాను భారత్ అప్పగిస్తుందా..?
## రూల్స్ ఏం చెబుతున్నాయి?

ఢిల్లీ, నవంబర్ 18 (భారత శక్తి): మానవత్వాన్ని మరచి తీవ్ర నేరాలకు పాల్పడ్డారన్న కేసులో మాజీ ప్రధాని షేక్ హసీనాకు బంగ్లాదేశ్ ప్రభుత్వం మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమెను తమకు అప్పగించాలని యూనస్ ప్రభుత్వం కోరడంపై భారత్ ఆచితూచి స్పందించింది. హసీనాను భారత్ అప్పగిస్తుందా? లేదా ఆ దేశ అభ్యర్థనను తోసిపుచ్చుతుందా? అన్న విషయం ఆసక్తిగా మారింది. ఈ నేపథ్యంలో అసలు ఇరు దేశాల మధ్య ఒప్పందంలోని నిబంధనలు ఏం చెబుతున్నాయనే విషయాన్ని పరిశీలిస్తే..



**భిన్న పరిస్థితి..**

సరిహద్దులో చొరబాట్లు, ఉగ్రవాద సమస్యను ఎదుర్కొనేందుకు భారత్, బంగ్లాదేశ్‌లు 2013లో అప్పగింత ఒప్పందంపై సంతకాలు చేశాయి. దేశం విడిచి పారిపోయిన వారిని అప్పగించేందుకు వీలుగా 2016లో ఇందులో సవరణలు చేశాయి. 1971 విమోచన యుద్ధానికి సంబంధించిన కేసుల పరిష్కారం దృష్ట్యా బంగ్లాదేశ్.. సరిహద్దులో దాక్కున్న యూఎల్ఎఫ్ఏ వేర్పాటువాదులను తిరిగి రప్పించే ఉద్దేశంతో భారత్.. ఈ ఒప్పందం చేసుకున్నాయి. కానీ, ప్రస్తుతం హసీనా కేసు మాత్రం వీటికి భిన్నంగా కనిపిస్తోంది. అభియోగాలు నమోదు కావడం, నిందితుడిగా ఉండటం లేదా దోషిగా తేలిన సందర్భంలో.. సంబంధిత వ్యక్తుల అప్పగింతకు విజ్ఞప్తి చేయాలని ఒప్పందం స్పష్టంగా చెబుతోంది. హసీనా కేసులో బంగ్లాదేశ్ ఐసీటీ అరెస్టు వారెంట్ జారీ చేసినందున అక్కడి చట్టాల ప్రకారం ఆమెను అప్పగించాలన్న విజ్ఞప్తి విధానపరమైన షరతుకు లోబడే ఉన్నట్లు. అయితే, ఎవరినైనా అప్పగించాలంటే ద్వంద్వ నేర సూత్రం పరిధిలో ఉండాలని ఒప్పందంలోని పలు నిబంధనలు చెబుతున్నాయి. అంటే.. ఆ నేరం అనేది ఇరుదేశాల చట్టాల ప్రకారం శిక్షార్హమైనదిగా ఉండాలి. మానవత్వాన్ని మరచి తీవ్ర నేరాలకు పాల్పడటం అనేది బంగ్లాదేశ్ చట్టాల ప్రకారం శిక్షార్హమైనవి. భారత్ మాత్రం ఇటువంటి వాటిని భిన్న కోణంలో చూస్తుంది. దీంతో హసీనాపై మోపిన అభియోగాలు ఇక్కడి చట్టాల ప్రకారం.. ఆమెను అప్పగించేందుకు చెల్లవని భారత్ వాదించే అవకాశం ఉందని తెలుస్తోంది.

**మినహాయింపులు..**

అప్పగింతకు సంబంధించి ఒప్పందంలో కొన్ని మినహాయింపులు కూడా ఉన్నాయి. ఆరోపించిన నేరాల విషయంలో రాజకీయ కోణం ఉందని భావిస్తే ఆ విజ్ఞప్తిని తిరస్కరించే అవకాశం ఉంది. న్యాయం చేసే ఉద్దేశం లేకపోవడం, దురుద్దేశాలతో అప్పగింత విజ్ఞప్తి చేసినట్లు భావించినా.. తిరస్కరించేందుకు వీలుంది. ఇందుకు సంబంధించి నిబంధనలు ఒప్పందంలో స్పష్టంగా ఉన్నాయి. ప్రస్తుతం యూనస్ ప్రభుత్వానికి హసీనా రాజకీయ విరోధి అయినందున.. ఇవి రాజకీయ ప్రేరేపితమని వాదించేందుకు భారత్‌కు అవకాశం ఉంది. మొత్తంగా ఏ విధంగా చూసినా.. హసీనాను భారత్ అంత తేలికగా అప్పగించే సూచనలు కనిపించడం లేదని విశ్లేషకుల అంచనా. ఇది ద్వైపాక్షిక ఒప్పందం అయినందున ఈ వివాదాలను ఇరుదేశాలే పరిష్కరించుకోవాల్సి ఉంటుంది.

## ఈవీఎంలలో ముందే 25 వేల ఓట్లు..
## ఆరోపణలపై స్పందించిన ఎన్నికల సంఘం

బీహార్, నవంబర్ 18 (భారత శక్తి):బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్‌కు ముందే ఈవీఎంలలో 25 వేల ఓట్ల చొప్పున ఓట్లు పడ్డాయన్న ఆర్జేడీ సీనియర్ నేత జగదానంద సింగ్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. ఆయన ఆరోపణలను ఖండిస్తున్నట్లు తెలిపింది.బీహార్ తీర్పు ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించలేదని, ఈవీఎంలలో అవకతవకలు జరిగినందున న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం లేకపోలేదని ఆర్జేడీ సోమవారం పేర్కొంది. పోలింగ్ ప్రారంభానికి ముందే ప్రతి ఈవీఎంలలో 25 వేల ఓట్లు పడ్డాయని, అయినప్పటికీ తాము 25 సీట్లు సాధించామని జగదానంద సింగ్ అన్నారు. ఈ ఆరోపణలపై స్పందించిన ఎన్నికల సంఘం, ఇది సాంకేతికంగా అసాధ్యమని స్పష్టం చేసింది. ఎన్నికల ప్రక్రియలో అనుసరించిన నిబంధనల ప్రకారం ఇవి తప్పుడు ఆరోపణలని పేర్కొంది. పోలింగ్‌కు ముందు 25 వేల ఓట్లు ఉండటం అనేది అసాధ్యమని తెలిపింది. ఈవీఎంలకు బ్లూటూత్, ఇంటర్నెట్, ఇతర కనెక్షన్లు ఏవీ ఉండవని గుర్తు చేసింది. బయటి నుంచి ఈవీఎంను యాక్సెస్ చేయడం లేదా డిజిటల్ ట్యాంపరింగ్ చేయడం అసాధ్యమని తెలిపింది. పోలింగ్‌కు ముందు ఈవీఎంలలో ప్రతి అభ్యర్థికి సున్నా ఓట్లు కనిపిస్తాయని తెలిపింది. పార్టీల ఏజెంట్ల సమక్షంలోనే మాక్ పోలింగ్ నిర్వహిస్తారని తెలిపింది. ఆ తర్వాత మాక్ పోల్ ఓట్లను కూడా తొలగిస్తారని వెల్లడించింది. ఈవీఎంల పంపిణీ కూడా ర్యాండమ్‌గా ఉంటుందని, కాబట్టి ఏ ఓటింగ్ యంత్రం ఏ పోలింగ్ కేంద్రానికి వెళుతుందో ఎవరూ చెప్పలేరని స్పష్టం చేసింది. పోలింగ్ ప్రక్రియ ప్రతి దశలో పార్టీల ఏజెంట్లు ఉంటారని తెలిపింది. రెండు విడతల్లోనూ ఆర్జేడీ ఒక్కసారి కూడా అభ్యంతరాలు చెప్పలేదని ఎన్నికల సంఘం తెలిపింది. జగదానంద్ సింగ్ కూడా ఆధారాలను సమర్పించలేదని వెల్లడించింది. మాక్ పోల్ సర్టిఫికెట్లు, ఫామ్ 17సీ, ఇతర పత్రాలపై ఆర్జేడీ సొంత ఏజెంట్లు సంతకం చేశారని తెలిపింది. కానీ ఇప్పుడు అందుకు విరుద్ధంగా ఆరోపణలు చేస్తున్నట్లు పేర్కొంది.

## రష్యాలో జైశంకర్.. పుతిన్‌తో భేటీ!



రష్యా, నవంబర్ 18 (భారత శక్తి): షాంఘై సహకార సంస్థ దేశాధినేతల మండలి సమావేశానికి భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ హాజరైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎస్‌సీవో ప్రతినిధి బృందంతో పాటు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో జైశంకర్ భేటీ అయ్యారు. క్రెమ్లిన్‌లో జరిగిన ఈ సమావేశానికి రష్యా ప్రధాని మిఖాయిల్ మిషుస్టిన్ సహా ఇరాన్, బెలారస్, కజక్‌స్థాన్, తజకిస్థాన్, కిర్గిస్థాన్, ఉజ్బెకిస్థాన్, పాకిస్థాన్ ప్రతినిధుల బృందం, ఎస్‌సీవో సెక్రటరీ జనరల్ నూర్లాన్ పాల్గొన్నారు. మరోవైపు, ప్రధాని నరేంద్ర మోదీతో పుతిన్ సన్నిహితుడు నికోలాయ్ పాత్రుషేవ్ సమావేశమయ్యారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న వీరిద్దరూ.. ఇరుదేశాల ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసే మార్గాలపై చర్చించారు. డిసెంబర్‌లో జరిగే భారత్‌రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశం ఏర్పాట్లను సమీక్షించినట్లు భారత్‌లోని రష్యా రాయబార కార్యాలయం వెల్లడించింది.

## దేశానికి పెద్దన్నగా నరేంద్ర మోదీ సహకరిస్తే
## అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి

హైదరాబాద్, నవంబర్ 18 (భారత శక్తి): దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకమవుతుందని అన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు ఇక్కడ మరో కొత్త నగరాన్ని నిర్మించాలని చూస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ రైజింగ్ 2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని, మిగతా సమయాల్లో పరస్పరం సహకారంతో అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి





చేసేందుకు మోదీ నేతృత్వంలోని కేంద్రం కృషి చేస్తోందని, ఈ క్రమంలో కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందని అన్నారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. కేంద్రం 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని నిర్దేశించుకుందని, అందులో తెలంగాణ వాటా 10 శాతంగా ఉండాలని భావిస్తున్నట్లు చెప్పారు. జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా ఉన్నాయని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్ఆర్ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్రం సహకారం ఉండాలని కోరారు. మోదీ గుజరాత్ మోడల్ రూపొందించినట్లే తాము తెలంగాణ మోడల్ తీసుకువచ్చామని, కాబట్టి తన రాష్ట్రానికి ఇచ్చిన సహకారం తమకూ ఇవ్వాలని అన్నారు. మోదీ సబర్మతి ప్రక్షాళన చేసినట్లుగా తాము మూసీని చేస్తున్నామని అన్నారు.

# వెంటాడుతున్న వైఫల్యాలు.. (పార్ట్:2)

**రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే శాఖల్లో అత్యంత ముఖ్యమైన శాఖ మున్సిపల్ శాఖ.. మున్సిపల్ శాఖతో ఇతర శాఖలకు పరస్పర సంబంధం కలిగి ఉంటుంది.. రాష్ట్ర నిర్మాణంలో మున్సిపల్ శాఖ పునాదిలాంటిది..పునాది బలంగా లేకపోతే రాష్ట్రం అనబడే భవంతి పేకముక్కలా కూలిపోతుంది.. అలాంటి శాఖ నిర్వహణ ఎంతో నైపుణ్యంతో, నిజాయితీగా చేయాల్సి ఉంటుంది.. ఒక అనుభవజ్ఞుడైన మంత్రి ఈ శాఖకు ప్రాతినిధ్యం వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. అప్పుడే మిగతా శాఖలు కూడా సమన్వయంగా పనిచేయగలుగుతాయి.. పట్టణ అభివృద్ధి అయినా, రూరల్ లో అభివృద్ధి జరగాలన్నా, మున్సిపల్ శాఖ కీలక పాత్ర పోషిస్తుంది.. కానీ తెలంగాణాలో ప్రస్తుత పరిస్థితి ఇందుకు భిన్నంగా కనిపిస్తోంది.. మున్సిపల్ శాఖలో అడుగడుగునా అవినీతి తాండవం ఆడుతోంది.. చిన్న స్థాయి ఉద్యోగి నుంచి ఉన్నతాధికారుల వరకు లంచాల మత్తులో మునిగి తేలుతున్నారు.. ఇక అధికార రాజకీయనాయకుల జోక్యం కూడా ఈ శాఖలో విపరీతంగా ఉంటోంది.. దీంతో అభివృద్ధి కుంటుపడుతోంది.. అయితే తెలంగాణ ప్రభుత్వంలో అత్యంత కీలకమైన మున్సిపల్ శాఖకు ఒక మంత్రి అంటూ లేకపోవడం మైనస్ అని చెప్పవచ్చు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ శాఖను తనదగ్గరే ఉంచుకున్నారు.. బాగానే ఉంది.. ఎలాంటి అవినీతి చోటుచేసుకోకుండా చూసుకోవడానికి కావచ్చు అనుకుందాం.. కానీ పరిస్థితులు ఇందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి.. లెక్కకు మించి అవినీతి ఈ శాఖలో రాజ్యమేలుతోంది.. మరి ఈ వ్యవహారాలు ముఖ్యమంత్రి దృష్టికి రావడం లేదా..? రాకుండా ఎవరైనా అడ్డుపడుతున్నారా..? లేక ఆయనకు తెలిసినా నిమ్మకుండిపోతున్నాడా..? లేక ఈ శాఖలో జరుగుతున్న అవినీతిలో ఆయనకు గానీ, ఆయన అస్మదీయులకు గానీ పరోక్షంగానో ప్రత్యక్షంగానో సంబంధాలు ఉన్నాయా..? అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు విశ్లేషకులు, సామాజిక వేత్తలు.. మరి ఈ ప్రశ్నలకు సమాధానం ప్రభుత్వం చెప్పగలదా..? అని సూటిగా ప్రశ్నిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..**

***(స్పెషల్ కరస్పాండెంట్) :***
***హైదరాబాద్, నవంబర్ 18 ( భారత శక్తి ) :***

మున్సిపల్ శాఖ లంచాలు, డిమాండ్లతో అంటకాగుతోంది.. లెక్కలేనన్ని ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఏసీబీ కొంతమంది మునిసిపల్ అధికారులపై చర్యలు తీసుకుంది. కానీ ఏమిటి లాభం..? ఈ లంచావతారాలు సస్పెండ్ అయ్యి, రెండు మూడు నెలల్లో తిరిగి విధుల్లో చేరుతున్నారు.. తమ పంథాను కొనసాగిస్తున్నారు..

ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేస్తోంది.. కొన్ని అభివృద్ధి పథకాలలో ఖర్చుల వాస్తవికత,







బిల్లింగ్ విధానాల్లో విపరీతమైన అక్రమాలు వెలుగు చూశాయి.. ఈ అవినీతి కారణంగా జరగాల్సిన పనులు నిలిచిపోవడం లేదా సగం సగం పనులు మాత్రమే జరగడం వలన ప్రజాధనం మట్టిలో కలిసిపోతోంది.. కాంట్రాక్టర్లకు బిల్లులు శాంక్షన్ చేయాలంటే అధికారులకు కమిషన్ రూపంలో లంచాలు చెల్లించాల్సి రావడంతో కాంట్రాక్టర్ లు నాశిరకం పనులు చేస్తున్నారు..

**తక్షణ నియంత్రణ జరగడం లేదు :**

ఏసీబీ ఆకస్మికంగా తనిఖీలు చేస్తున్నా.. అన్ని మునిసిపాలిటీలలో ఈ వ్యవహారం సక్రమంగా జరగడం లేదన్నది వాస్తవం.. దీంతో అధికారులు మరింత రెచ్చిపోతున్నారు.. "కట్టలు తెగిన అవినీతి", "అవినీతి కంపు" అనే శీర్షికలతో ప్రధాన వార్తలు వస్తుండటం మనం చూస్తున్నాము.. కాగా పౌరులు తమ నైతిక బాధ్యతగా ఎన్ని ఫిర్యాదులు చేస్తున్నా ఫిర్యాదు వ్యవస్థలు పూర్తిగా సమర్థవంతంగా పనిచేయకపోవడంతో పరిస్థితులు అగమ్యగోచరంగా కనిపిస్తున్నాయి..

అయితే 2019లో లోకల్ సర్కిల్స్, ట్రాన్సపరెంసీ ఇంటర్నేషనల్ ఇండియా నిర్వహించిన సర్వే ప్రకారం, తెలంగాణలో 67శాతం మంది పౌరులు గత ఏడాది వరకు ప్రభుత్వ ఉద్యోగులకు లంచాలు చెల్లించాల్సి వచ్చిందని తేలింది.. దారుణం ఏమిటంటే తెలంగాణ మున్సిపల్ శాఖ ఈ క్రమంలో ముందువరుసలో ఉన్నట్లు ఈ సర్వే లో తేలిపోయింది.. మరొక సర్వేలో 95 శాతం మంది ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి భారీగా పేరుకుపోయిందని అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తేలింది.. కాగా కొన్నిసార్లు అవినీతి పరులపై కేసులు నమోదు అయినా ఎలాంటి చర్యలు గైకొనబడలేదు.. ఇది గర్హనీయం.. దీనితో ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం లేకుండా పోతుంది.. ప్రభుత్వ ఉద్యోగులు తప్పు చేసినా ఎలాంటి శిక్షలు వుండవు అనే అభిప్రాయం బలంగా నాటుకుపోయింది.. అలాగే, అధికారుల విషయాల్లో సంఘటనలపై లోకాయుక్తా వంటి న్యాయ సంస్థలు కూడా జోక్యం చేసుకున్న సందర్భాలున్నాయి..

ఇక ప్రజలు కొన్ని మునిసిపల్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పనుల నాణ్యతపై, అసంపూర్తిగా జరిగిన పనులపై ఎన్నెన్నో ఫిర్యాదులు చేశారు.. ఈ వ్యవహారంలో అధికారులు లంచాలు డిమాండ్ చేసినట్లు కూడా ఫిర్యాదులు చేశారు.. కానీ చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించలేదు..

**అవినీతి మూలాలు :**

మున్సిపల్ శాఖలో ఇంత అవినీతి ఎందుకు పెచ్చుమీరిపోతోందో గమనిస్తే.. సిస్టమ్ లో పరిపాలనా లోపాలు ప్రధాన కారణంగా కనిపిస్తోంది.. అలాగే నియంత్రణ వ్యవస్థలు సరిగా పనిచేయకపోవడం ఒక కారణంగా చెప్పుకోవచ్చు.. మునిసిపల్ అధికారుల పని పర్యవేక్షణ, ఆడిట్, ఆమోద విధానాల్లో డొల్లతనం కనిపిస్తోంది.. .పనుల అంచనా, బడ్జెట్ కేటాయింపు, ఖర్చుల వివరాల పారదర్శకత లేకపోవడం వల్ల అక్రమాలు చేయగల అవకాశాలు మెండుగా ఉన్నాయి..

ఇక ప్రజల అవగాహన లోపం కూడా కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.. చాలామంది ప్రజలు తమ హక్కులు, ఫిర్యాదు మార్గాలను పూర్తిగా తెలుసుకోకపోవడం, లేదా మునిసిపల్ డిపార్ట్‌మెంట్ లలో అవినీతి కొనసాగుతుంటే కూడా దానికి వ్యతిరేకంగా చర్య తీసుకోవడంలో ఆక్టివ్‌గా పాల్గొనకపోవడం కూడా జరుగుతోంది.. అయితే చాలామంది "నేను ఫిర్యాదు చేసినా మారతుందా?" అనే సందేహం ఉండటం కూడా ఒక కారణం అవుతోంది..

**రాజకీయ వత్తిడులు :**

కొన్ని ప్రభుత్వ ప్రాజెక్టులు రాజకీయ



నాయకులకు సంబంధించి ఉంటాయి.. మునిసిపల్ అభివృద్ధి పనులు రాజకీయ లాభాల కోసం ఉపయోగించబడే అవకాశం ఉంది. మేయర్లు, స్థానిక పార్టీ నాయకులు మునిసిపల్ అధికారులతో కలిసి పనిచేసి, పనుల పథకాల్లో తమ ప్రాధాన్యతలను ఇన్‌బిల్డ్ చేయవచ్చు, దీనితో అక్కడి పరిస్థితులు అవినీతికి దారితీస్తాయి..

**సంస్థాగత అభివృద్ధి లోపాలు :**

ఎక్కడైనా, ఎప్పుడైనా అధికారులు, మధ్యవర్తులు, ప్రజలు వీరిమధ్య ఒక అవినీతిపరమైన నెట్‌వర్క్ ఏర్పడినప్పుడు, మధ్యవర్దులు అవినీతికి తెరలేపుతారు.. దీంతో ఎన్నో సమస్యలు ఉత్పన్నం అవుతాయి..

*** విచారణ, శిక్షలో సరైన పారదర్శకత, వేగం లేకపోవడం :**

కేసులు నమోదు అయినా, విచారణలు ఆలస్యం అవుతుండడం జరుగుతోంది.. అంతే కాకుండా న్యాయస్థానాల్లో కూడా సమర్థవంతమైన తీర్పులు రాకపోవడంతో.. అవినీతిపరులు భయం అనేది లేకుండా లంచాలు తీసుకుంటున్నారు.. అలాగే కొన్నిసార్లు అధికారులపై కఠిన ప్రాసిక్యూషన్ లేకపోవడం కూడా జరుగుతోంది..

**నివారణ మార్గాలు :**

ఇప్పుడు, అవినీతి తగ్గించడానికి అంటే పూర్తిగా నివారించడానికి కారణాలు వెదికితే.. పారదర్శకత పెరగాలి.. మునిసిపల్ అధికారులతో సంబంధించింది అన్ని పథకాల ఖర్చులు, అడ్వర్టైజ్‌మెంట్లు, బిడ్డింగ్ వివరాలు ఆన్‌లైన్‌లో చూపించాలి. సరైన "పబ్లిక్ డాష్‌బోర్డ్" ఉండాలి, ప్రజలు ఎలా, ఎంత ఖర్చు జరిగింది అన్నది చూడగలగాలి. మునిసిపల్ పనులపై నిరంతర ఆడిట్ ఉండాలి. అంతర్గత వ్యవహారాలను సరిదిద్దడానికి థర్డ్ పార్టీ ఆడిట్ ఏజెన్సీస్ ను నియమించాలి.

**పబ్లిక్ భాగస్వామ్యం :**

ప్రజల ఫిర్యాదుల వ్యవస్థ బలోపేతం చేయాలి.. ప్రజలు లంచం డిమాండులుగా ఎదురైనప్పుడు, వారి ఫిర్యాదులను ఆన్‌లైన్ / టోల్‌ఫ్రీ నంబర్ల ద్వారా వివరంగా దాఖలు చేయగలిగే వెసులుబాటు కలిపించాలి.. ప్రతి వార్డ్ లో ప్రజల ప్రాతినిధ్య కమిటీ ఉండాలి, వారు మునిసిపల్ పనుల పురోగతిని పర్యవేక్షించగలగాలి.

**శిక్షలు, నిబంధనలు కఠినతరం చేయాలి :**

లంచం అడిగిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఏసీబీ వంటి దర్యాప్తు సంస్థల పని వేగవంతం చేయాలి. అధికారులు పదవిలో ఉండే టెర్మ్ / పదవీకాలాన్ని నియంత్రించాలి అంటే ఒకే చోట కాకుండా వివిధ ప్రాంతాల్లో నియమించాలి.. ఇలా చేయడం వలన సిస్టం అనేది ఒక పద్దతిలో కొనసాగుతుంది.. వివిధ ప్రాంతాల్లో, పనిచేయదు మూలాన ఉద్యోగులు అంత త్వరగా అవినీతి చేసే అవకాశం ఉండదు.. ఇక అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో నిర్దిష్టమైన క్లియర్ మ్యాపింగ్ ఉండాలి: ప్రతి ప్రాజెక్టుకు బడ్జెట్, టైమ్‌లైన్, పనుల దశలు ముందు నుండి పబ్లిక్‌కు అందుబాటులో ఉండాలి. ప్రాజెక్టుల అంచనా, రేటింగ్ మార్గదర్శకాలను రూపొందించాలి.. ఈ అంచనాలతో ప్రజల నుంచి సూచనలు తీసుకోవాలి.. వారి స్పందన ఏమిటో తెలుసుకోవాలి..

మునిసిపల్ శాఖల్లో "పరీక్ష, శిక్షణ ప్రోగ్రామ్‌లు" పెట్టాలి, అధికారులకు నైతిక నడక, మంచి పాలనా ఆచరణలను నెరిపించాలి.. సమర్థవంతమైన, నిజాయితీ గలిగిన అధికారులను తగిన విధంగా ప్రోత్సహించాలి వారికి ప్రమోషన్లు ఇవ్వాలి..

నగర స్థానిక సంస్థలకు లోకాయుక్తా, మానిటరింగ్ బోర్డులు, స్వతంత్ర పర్యవేక్షణ సంస్థలతో ముడిపెట్టాలి.. సామాజిక మీడియా, ప్రజా ఒక్టావ్ ఉపయోగించి అవినీతి చెక్ పెట్టాలి.. స్థానిక మీడియా, ఎన్‌జీఓలు, ప్రజల చేత పర్యవేక్షణ చేయించాలి..

అయితే, ఈ మార్గాలను అమలు చేయడంలో కొన్ని సవాళ్లు కూడా ఉంటాయి: ప్రజలలో జాగ్రత్త, అవగాహన పెంచడం, ఫిర్యాదు ఫ్రేమ్‌వర్క్‌లను వాస్తవంగా ఉపయోగించగల అనుభవాన్ని అందించాలి.. అయితే కొందరు అధికారులు తమ నియంత్రణ తగ్గిపోవాలని భావించవచ్చు లేదా అవినీతిపరమైన పద్ధతులను సరికొత్తగా కొనసాగించవచ్చు.. అందుకే ఆడిట్, పారదర్శక డ్యాష్‌బోర్డులు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు సరిపడా నిధులు కేటాయించాలి.. రాజకీయ జోక్యం లేకుండా చేయాలి..

తెలంగాణ మున్సిపల్ శాఖలో అవినీతి భయంకరమైన సమస్యగా మారిపోయింది.. ఇది లంచాలు, అక్రమ బిలింగ్, పనుల నాణ్యత, ప్రజల పాల్గొనకపోవడం వంటి వివిధ రూపాల్లో కనిపిస్తుంది. దీనికి మూల కారణాలు పరిపాలనా లోపాలు, ప్రజల అవగాహన లోపాలు, శిక్ష, నిర్దిష్ట నియంత్రణ వ్యవస్థలలో లోపాలు ఉండటం. కానీ మార్పు సాధించడానికి సవాళ్లు ఉన్నా, ఒక సమగ్ర వ్యూహాత్మక ప్రణాళికతో బాటు ప్రజలను భాగస్వాములను చెయ్యడం లాంటివి చేయగలిగితే ఈ అవినీతి తగ్గించగలుగుతాం.. పూర్తిగా నిర్మూలించగలుగుతాం..

---

## బీఆర్ఎస్ ఓటమి, కొత్త పార్టీ ఏర్పాటుపై
# కవిత కీలక వ్యాఖ్యలు

- **బీఆర్ఎస్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదన్న కవిత**
- **కుట్ర చేసి తనను పార్టీ నుంచి బయటకు పంపారని ఆరోపణ**
- **ప్రస్తుతానికి కొత్త పార్టీ ఆలోచన లేదని వెల్లడి**
- **తుమ్మల వంటి నేతను వదులుకోవడం వల్లే బీఆర్ఎస్ అధికారానికి దూరమైందని విశ్లేషణ**
- **భవిష్యత్తులో తామే బాధ్యతాయుత ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని ప్రకటన**



హైదరాబాద్, నవంబర్ 18 (భారత శక్తి):తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ పార్టీపై, తన రాజకీయ భవిష్యత్తుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌తో తనకు ఇప్పుడు ఎలాంటి సంబంధం లేదని, కుట్రపూరితంగా తనను, తన కుటుంబాన్ని పార్టీకి దూరం చేశారని ఆరోపించారు. ప్రస్తుతానికి కొత్త రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి తనను సస్పెండ్ చేశారని, ఆ పార్టీతో తన బంధం తెగిపోయిందని కవిత తేల్చిచెప్పారు. ఖమ్మం జిల్లాకు చెందిన బలమైన నేత తుమ్మల నాగేశ్వరరావును పార్టీ వదులుకోవడమే బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణమని విశ్లేషించారు. తుమ్మల లాంటి నేతను దూరం చేసుకోవడం నూటికి నూరు శాతం పెద్ద తప్పని అన్నారు. బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు తనకు, జాగృతి కార్యకర్తలకు తీవ్ర అన్యాయం జరిగిందని, కనీస గుర్తింపు కూడా లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో అధికార, ప్రతిపక్షాలు రెండూ తమ బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమయ్యాయని కవిత విమర్శించారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో తామే బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను పోషిస్తామని ప్రకటించారు. సామాజిక తెలంగాణ సాధనే తన ఆశయమని, అవకాశం, అధికారం, ఆత్మగౌరవం కోసమే తన పోరాటమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా కవిత విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీలను మోసం చేస్తున్నారని, బీసీల ద్రోహిగా మిగిలిపోతారని ఆరోపించారు. బీసీల పేరుతో కాంగ్రెస్ ఢిల్లీలో దొంగ దీక్షలు చేసిందని ఎద్దేవా చేశారు.

---

# అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోకండి



హైదరాబాద్, నవంబర్ 18 (భారత శక్తి): మావోయిస్టులు అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోవద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అర్బన్ నక్సలైట్లు పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల పర్యటనకు వచ్చిన ఆయన వేములవాడ ఏరియా ఆసుపత్రికి రూ. 1.5 కోట్ల విలువైన వైద్య పరికరాలను అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మావోయిస్టులు అర్బన్ నక్సలైట్ల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. వారి మాటలు నమ్మి అమాయక పేదలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేక తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల చావుకు అర్బన్ నక్సలైట్లు కారణమని అన్నారు. అర్బన్ నక్సలైట్లు దేశద్రోహులని ఆయన మండిపడ్డారు. నక్సలైట్లు ఇప్పటికైనా తుపాకీని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడానికి మరో నాలుగు నెలల గడువు మాత్రమే ఉందని అన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని ఆయన పేర్కొన్నారు.

---

## ఇందిరా గాంధీ జయంతి..
# మహిళలకు తెలంగాణ ప్రభుత్వం కానుక



హైదరాబాద్, నవంబర్ 18 (భారత శక్తి): తెలంగాణలోని మహిళలకు కోటి చీరలు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం కోటి మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తోందని చెప్పారు. సమాజంలో మహిళల గౌరవం, ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా ప్రభుత్వం తీసుకున్న ప్రగతిశీల పథకం ఇదని వెల్లడించారు. బుధవారం (నవంబర్ 19) నుంచి డిసెంబర్ 9 వరకు గ్రామీణ ప్రాంతాల్లో మొదటి విడతగా, మార్చి 1 నుంచి 8 వరకు రెండో విడతగా పట్టణాల్లో చీరల పంపిణీ జరగనుంది. మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కానుక ఇది అని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.